## దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది

2లో...




# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 16, నవంబర్ 2023 | 16 పేజీలు


## ఈటల 20ఏళ్లలో హుజురాబాద్‌కు

# చేసిందేమి లేదు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో గడిచిన 20సంవత్సరాల కాలంలో ఈటల రాజేందర్ సానుభూతి మాటలు మాట్లాడడం తప్ప నియోజకవర్గానికి చేసిందేమి లేదని, హుజురాబాద్‌లో ఓడిపోతానన్న భయంతోనే.. గజ్వేల్‌కు వెళ్లి అక్కడ మీ బిడ్డను అంటున్నాడు.. హుజురాబాద్‌కు వచ్చి ఇక్కడ మీ బిడ్డను అంటున్నాడు.. ఇంకా ఎంతకాలం ప్రజలను మోసం చేస్తావు అంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు.



గజ్వేల్‌కు వెళ్లి అక్కడ మీ బిడ్డను.. హుజురాబాద్‌కు వచ్చి ఇక్కడ మీ బిడ్డను అంటున్నాడు

బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే..

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్

16 లో..

2వపేజీలో...



## వివాహాలకు అడ్డంకిగా

# ఎన్నికల కోడ్

### కఠిన నిబంధనలతో ఇబ్బందులు

### ఆంక్షలతో అవస్థలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** కార్తీకమాసం ప్రారంభం కావడంతో శుభకార్యాలు నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమైయ్యాయి. ఆశ్వీయుజ మాసంలో అంతంగా శుభకార్యాలు లేకపోవడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కార్తీకమాసం పవిత్రమైనందున శుభకార్యాలు నిర్వహించేందుకు ప్రజలు ముందుకు వచ్చారు. ఎన్నికల నియమావళి అమలు జరుగుతుండటంతో వివాహాలకు కొంత ఇబ్బందిగానే మారింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తుండటంతో వివాహాలు జరుపుకునేందుకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేసుకుని సిద్ధం చేసుకోవాలంటే ఆంక్షలు అవస్థలకు దారితీస్తున్నాయి.

2 లో..

## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా

# విధులు నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలకు జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.

## అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు

# ఇంటి నుండే ఓటింగ్ సదుపాయం

జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఈనెల 30న పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోలేని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్ధుల కొరకు భారత ఎన్నికల సంఘం ఇంటి నుండే ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో కల్పించవలసిన వసతులపై జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి బిఎల్ఓలకు దిశానిర్ధేశం చేశారు.

2లో...

# ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి..





బుధవారం రోజున ఐడివోసిలోని సమావేశ మందిరంలో ఎన్నికల కమీషన్ పరిశీలకులతో కలిసి కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాల మోడల్ కోడ్ కండక్ట్ టీంలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు టీంలోని అధికారులు వారి విధులను సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసే వారి పట్ల నిఘా ఉండాలని,ఓటర్లను భయభ్రాంతులకు గురి కాకుండా యసిసిటీంలు పర్యవేక్షించాలని అన్నారు.క్షేత్రస్థాయిలో టీంలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు.ఎన్నికల కమీషన్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా,జగిత్యాల, ధర్మపురి, సాధారణ పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర,వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్, వివిధ నోడల్ అధికారులు,మాస్టర్ ట్రైనర్,యసిసి టీంలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసేందుకు ... ప్రత్యామ్నాయ ధృవీకరణ పత్రాలు ఇవే

జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** ఈ నెల 30 వ తేదిన జరగుతున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితలో పేరుండి.. ఓటరు గుర్తింపు కార్డు ఎపిక్ కార్డు లేకున్న 12 రకాల గుర్తింపు కార్డులను వినియోగించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.బుధవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్‌మహాజన్ మాట్లాడుతూ ఆధార్,ఉపాధి హామి జాబ్ కార్డు ,బ్యాంకు,తపాల కార్యాలయం జారి చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్, కేంద్ర కార్మికశాఖ జారి చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్‌పాన్ కార్డు రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా ఆర్జిఐ,నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ జారి చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్ ఫోటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,పీఎస్‌యూలు పబ్లిక్ లిమిటేడ్ జారి చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు,ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారి చేసిన అధికారిక గుర్తింపు కార్డులు కేంద్ర సామాజిక న్యాయ సాధికారత, మంత్రిత్వ శాఖ జారి చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు కొరకు ఇంటి నుండే ఓటింగ్ సదుపాయం





మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులు, వయో వృద్ధులు ఎన్నికలలో సకలాంగులతో సమానంగా పాల్గొని వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించిందని పేర్కొన్నారు. 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం ఉన్న వారి కొరకు ఇంటివద్ద నుండే తమ ఓటు హక్కును వినియోగించుకునేలా హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరిగిందని, బిఎల్ఓల ద్వారా 12డి ఫారంలను నోడల్ అధికారులు నియోజకవర్గం వారిగా స్వీకరించడానికి నియమించడం జరిగిందని తెలిపారు. ఇతర వృద్ధులు, దివ్యాంగుల ఓటింగ్ కొరకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించడంతో పాటు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక సదుపాయాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటింగ్‌లో దివ్యాంగులు, వయోవృద్ధులు పాల్గొని అందరికి ఆదర్శంగా నిలిచి ఓటింగ్ శాతం పెంచడంలో మీ వంతు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు పోలింగ్ రోజు సదరం సర్టిఫికెట్ అడగకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డిడబ్ల్యూఓ సరస్వతి, అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి, సినియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు సముద్రాల జనార్ధన్ రావు, పెన్షన్ సంఘం అధ్యక్షులు మెసం అంజయ్య, రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు కేశవ రెడ్డి, తెలంగాణ పిడబ్ల్యూడి అధ్యక్షులు రాజిరెడ్డి, బిఎల్ఓలు, వృద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# 16 నుండి ఓటర్ స్లిప్‌ల పంపిణీ

*మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త*

ఈ నెల 16నుండి జిల్లాలోని డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లోని ఓటర్లందరికి ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో సంబందిత రిటర్నింగ్ అధికారి నాయకత్వంలో సెక్టోరల్ అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల సహకారంతో బిఎల్వోల ద్వారా ప్రతి ఓటరుకు చేరే విధంగా ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కోసం జిల్లా పౌరసరఫరాల అధికారి బి.రాజేందర్ సెల్.నెం.8008537939ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.

# ఆదివాసి పోరాటాలకు స్ఫూర్తిదాత బిర్సాముండా

*మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త*

ఆదివాసి పోరాటాలకు స్ఫూర్తిదాత బిర్సా ముండా అని గిరిజన సామాజిక చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం బిర్సా ముండా జయంతిలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. జార్ఖండ్ రాష్ట్రంలోని పులిహాట్ అడవి ప్రాంతంలో జన్మించిన బిర్సా ముండా చిన్నతనం నుండే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాడన్నారు. జార్ఖండ్, ఒడిస్సా, బీహార్, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల్లో ఆదివాసులను ఏకం చేసి సాయుధపోరాటాలు నిర్వహించిన యోదుడని కొనియాడారు. భూమి, భుక్తి, గిరిజనుల విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని తెలిపారు.

# వివాహాలకు అడ్డంకిగా
# ఎన్నికల కోడ్

మొదటి పేజి తరువాయి..

ఈనెల 16 నుంచి శుభముహూర్తాలు ప్రారంభకానున్నాయి. వివాహాలు, శుభకార్యాలు జరిపేందుకు దుస్తులు, బంగారం, నగదు తదితర వస్తువులు సిద్ధం చేసుకోవాలి. వివాహం నిర్వహించాలంటే ఖర్చుతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలో ధైర్యంగా ముందుకెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లితే సీజ్ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పెళ్లిళ్లకు, శుభకార్యాలకు కావాల్సిన నగదును తీసుకెళ్లాలంటే వెనకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. పంక్షన్‌హాల్ బుక్ చేసుకోవాలన్నా టెంట్లు, వంట మనుషులు, బంగారం, దుస్తులు కొనుగోలు చేసుకోవాలంటే పెద్దమొత్తంలో పైకాన్ని తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఎక్కడైనా పట్టుబడితే ఆధారాలు చూపించకపోతే సీజ్ చేస్తారు. తిరిగి విడిపించుకోవాలంటే సమయం తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఆంక్షలు ఇబ్బందిగా మారాయి. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలు నిర్వహించడం సభలు, సమావేశాలు వివిధ పార్టీల అభ్యర్థులు ఏర్పాటు చేస్తుండటంతో పంక్షన్ హాల్‌లు కూడా దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో శుభకార్యాలు నిర్వహించు కోవాలనుకునే ముందస్తుగా బుక్ చేసుకోవాల్సి వస్తుంది. వివాహాలకై కార్లు, బస్సులు అవసరం. ఎన్నికల షెడ్యూల్ జారీకాగానే వివిధ పార్టీల అభ్యర్థులు కార్లను ప్రచారం నిమిత్తం బుక్ చేసుకోవడంతో దొరకడం లేదు. పలువురు అభ్యర్థులు ప్రైవేట్ వాహానాలను ప్రచారానికి వినియోగిస్తున్నారు. శుభకార్యాలు నిర్వహించు కోవాలనుకునే వారికి వాహానాల కొరత ఏర్పడింది. ఇది ఇలా ఉండగా డిజిటల్ లావాదేవీలు కూడా పెద్దమొత్తంలో చేసే పరిస్థితి లేదు. రూపాయలు లక్షకు మించి డిజిటల్ లావాదేవి నిర్వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. డిజిటల్ లావాదేవీలపై కూడా నిఘా ఉంచారు. ఏమాత్రం అనుమానం వచ్చిన నోటీసులు జారీ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు కూడా నమోదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుభకార్యాలు నిర్వహించేందుకు జంకుతున్నారు. కార్తీకమాసంలో ప్రతి ఒక్కరూ శుభకార్యాలను నిర్వహించుకోవాలని చూస్తుంటారు. అనుకోకుండా ఎన్నికలు రావడంతో ఆలోచనలో పడ్డారు. ఇబ్బందులు ఎదుర్కొన్న దానికంటే ఎన్నికలు అయిన తరువాతే కార్యక్రమాలు నిర్వహించుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతూ సర్దుకపోతున్నారు. ఏది ఏమైనప్పటికి ఎన్నికల కోడ్ ఆంక్షలు శుభకార్యాలపై పడిందనడంలో సందేహం లేదు.

# దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది

**- మంత్రి కేటీఆర్**

**చందుర్తి, ప్రభాతవార్త:** దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి, రుద్రంగి మండలాల్లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కావాలా... కరెంట్ కావాలా తెలంగాణ ప్రజలే తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అధోగతి పాలయిందని విమర్శించారు. ఈ ఎన్నికలు వేములవాడలో ఆది శ్రీనివాస్‌కు, లక్ష్మీనర్సింహా రావు మధ్య పోటీ కాదని, పార్టీల మధ్య పంచాయతీ అని అన్నారు. మూడు గంటల కరెంట్ కావాలా, ఇరవై నాలుగు గంటల కరెంట్ కావాలా అని ప్రజలు ఆలోచించాలని అన్నారు. తెల్ల రేషన్ కారు ఉన్న వారికి 93లక్షల మందికి ఐదు లక్షల బీమా వర్తింపజేస్తామని అన్నారు. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ దరిద్రమని తెలిపారు. రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో మూడు సంవత్సరాలు కరోనాతో ఇబ్బంది పడ్డారని అన్నారు. వేములవాడ నియోజక వర్గంలో 50వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని, అదేవిధంగా ఇంటింటికి తాగునీరు మిషన్ భగీరథతో ఇస్తున్నామని తెలిపారు.



## పుస్తెలతాడు చోరీకి యత్నించిన నిందితుడి అరెస్టు



ధర్మపురి, ప్రభాతవార్త :
ధర్మపురి మండల కేంద్రంలో ఈనెల 10న ఓ వృద్ధురాలి మెడలో నుండి పుస్తెలతాడు చోరీకి యత్నించిన శ్రీనివాస్ అనే నిందితుడిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ రమణమూర్తి తెలిపారు. కేసుకు సంబంధించి వివరాలను సిఐ వివరిస్తూ ధర్మపురి ఎల్ఐసి కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఎంప్లాయ్‌గా పనిచేస్తున్న బాకి శ్రీనివాస్ కొంత కాలం నుండి జల్సాలకు అలవాటు పడ్డాడు. జల్సా ఖర్చులకు తనకు లభించే వేతనం సరిపోకపోవడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈనెల 10న రాత్రి 7:30కి స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వెనుక వైపు నుండి ఒజ్జెల నర్సమ్మ అనే వృద్ధురాలు ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తుండగా, గమనించిన శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై వెళ్తూ, వృద్ధురాలి మెడలో నుండి పుస్తెలతాడు లాగి చోరీకి యత్నించాడు. దాంతో సదరు వృద్ధురాలు పుస్తెలతాడును గట్టిగా పట్టుకొని కేకలు వేయడంతో శ్రీనివాస్ భయపడి పారిపోయాడు. సంఘటన జరిగిన నుండి స్థానిక సిఐ రమణమూర్తి పర్యవేక్షణలో పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టారు. బుధవారం దుర్గా కాలనీ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీయత్నానికి పాల్పడినట్లు అంగీకరించడానికి తెలిపారు. నిందితుడిని పట్టుకునే విషయంలో ధర్మపురి ఎస్సైలు దత్తాద్రి, రామకృష్ణలతో పాటు సర్కిల్ పరిధిలో గల వివిధ మండలాల ఎస్సైలు, సిబ్బంది కృషి చేసినట్లు తెలిపారు.

# అభివద్ధికి ఆమడ దూరంలో జంట నగరాలు

ప్రభాతవార్త-బాలసముద్రం:
రాష్ట్ర రాజధాని తరువాత అతిపెద్ద త్రినగరిగా ప్రసిద్ధి గాంచిన వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాలు పూర్తిగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఎంసిపిఐ(యు) వరంగల్ పశ్చిమ మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి అన్నారు. బుధవారం బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్‌ని కలిసి మద్దతు కోరారు. వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎంసిపిఐయు అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున ముదిరాజ్‌ని ప్రజలు ఆదరించాలని గెలిపించాలని ఎంసిపిఐయు హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంస రెడ్డి పిలుపునిచ్చారు. కాకతీయ కళా వైభవం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నోచుకోలేదు అని కాజీపేట రైల్వే జంక్షన్ రోజు రోజుకు నిర్వీర్యం అవుతుంటే, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటులో నిర్లక్ష్యం జరుగుతున్న ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటంలో పూర్తిగా వైఫల్యం చెందారని, పారిశ్రామిక అభివృద్ధి లేకపోవటంతో నిరుద్యోగం ఈ ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్నది అని కాకతీయ యూనివర్సిటీ, నిట్ లాంటి విద్యా సంస్థలు ఉన్నప్పటికీ వాటికి నిధులు అభివృద్ధికి తీసుకున్న చర్యలు శూన్యమన్నారు.



# రేపు నర్సంపేటకు రానున్న రాహుల్‌గాంధీ



నర్సంపేట, ప్రభాతవార్త
శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ట్రూషెడ్యూల్ కరారు కావడంతో రేపు నర్సంపేటకు రానున్నారు. ఇందుకోసం ఏఐసిసి సభ్యులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. మహేశ్వరం శివారు సెంట్‌మేరిస్ స్కూల్ ఎదురుగా ప్రధాన రహదారి ప్రక్కన ఎలిప్యాడ్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి పట్టణంలో రోడ్ షో నిర్వహించిన తర్వాత కార్నర్‌మీటింగ్‌లో మాట్లాడనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఆ పార్టీ నాయకులు పెండెం రామానంద్, రవీందర్‌రావులతో పాటు డీసీపీ రవీందర్, స్థానిక ఏసిపి తిరుమల్, సిఐ రవికుమార్‌లు ఉన్నారు.

## పాఠశాల సముదాయ సమావేశాన్ని పరిశీలించిన సిపిడి సెల్ బృందం



వెల్గటూర్, ప్రభాతవార్త :
ప్రస్తుతం పాఠశాలల్లో అమలు చేస్తున్న ఉన్నతి కార్యక్రమం వల్ల ప్రాథమికోన్నత స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడి నాణ్యమైన బోధన అందుతుందని సిపిడి సెల్ జిల్లా మానిటరింగ్ బృందం సభ్యులు పేర్కొన్నారు. బుధవారం వెల్గటూర్ ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత స్థాయి తెలుగు ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశాన్ని బృందం సభ్యులు బి.ఓదేలు కుమార్, పి.వినయధర్ రాజు, ఎండి షరీఫ్ అహ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు ఉన్నతి కార్యక్రమం విజయవంతానికి దోహదపడే పలు సూచనలు అందించారు. ప్రతి ఉపాధ్యాయుడు విధిగా టీచర్ డైరీ నిర్వహించాలని సూచించారు. తరగతి గది పరిశీలన, యూనిట్ పథకం, పాఠ్య పథక తయారీ, మాడ్యూల్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఉన్నతి కార్యక్రమాన్ని మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం ఉన్నందున బోధనలో భాగంగానే దీనిపై ఉపాద్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మెరుగుపరిచేందుకు పాఠశాల సముదాయ సమావేశాలు దోహదపడతాయని, వీటిని సద్వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సముదాయ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నందయ్య, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ బి.రాజేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేష్, గొల్లపల్లి, వెల్గటూర్, ఎండపల్లి మండలాల తెలుగు బాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు..

ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్



జమ్మికుంట, ప్రభాత వార్త:
అక్రమంగా మద్యం తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ అన్నారు. జమ్మికుంట పట్టణం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు. వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి స్వామి, రాపర్తి రవి అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తుండగా దాడులు చేసి వారి వద్ద నుండి 210 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ. 26,730 ఉంటుందని తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐలు రమాదేవి, కబీర్ దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుల్ లు మహేష్, పద్మావతి, శైలజ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జీలు, బస్టాండ్‌లో పోలీసుల తనిఖీలు



కోరుట్ల, ప్రభాతవార్త
అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని లాడ్జీలు, బస్టాండ్‌లో పోలీసులు తనిఖీలు చేశారు. స్థానిక లాడ్జిలో ఉన్న వ్యక్తుల బ్యాగులను, బస్టాండ్‌లో పలు పట్టణాలు, గ్రామాలకు వెళ్లే వారి బ్యాగులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో నేపథ్యంలో భాగంగా రూ.50వేల కంటే ఎక్కువ నగదు క్యారీ చేస్తే స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మేడిపల్లి ఎస్సైలు కిరణ్‌కుమార్, శ్యామ్‌రాజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.
రుద్రంగి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న వడ్డెపల్లి సంధ్య ఇటీవల డాక్టరేట్ సాధించడం పట్ల చందుర్తి మండల ఉపాధ్యాయులు సంధ్యను బుధవారం శాలువాతో సన్మానించారు. చందుర్తి మండలంలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో సంధ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీలత, యాదగిరి, సంజీవ్, శ్రీనివాస చారి, మాధవి, మమత, శ్యామల, సరిత, వనిత, కవిత తదితరులున్నారు.



# పోటీ నుండి తప్పుకున్న 5గురు వ్యక్తులు

## పోటీలో నిలిచిన 15మంది అభ్యర్థులు

**కోరుట్ల, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సోమవారం పోటీలో ఉన్న అభ్యర్థుల నామినేషన్‌ల స్క్రూటిని నిర్వహించగా అందులో 5గురు అభ్యర్థుల నామినేషన్‌లు తిరస్కరించగా, నామినేషన్‌ల ఉప సంహరణలో జువ్వాడి నవనీతకృష్ణారావు, ఆకుల హన్మండ్లు, దీటి సుభాష్, పోతు నాగార్జున్, కొండ చంద్రమాణిక్యం 5గురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారి, ఆర్డీఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శాసన సభ ఎన్నికల్లో మొత్తం 25మంది అభ్యర్థులు నామినేషన్‌లు వేయగా అందులో 5గురి నామినేషన్ తిరస్కరించామని, 5గురు అభ్యర్థులు నామినేషన్‌లు ఉపసంహరించుకున్నారని, పోటీలో 15మంది అభ్యర్థులు నిలిచారన్నారు. బీజేపీ నుండి అరవింద్ ధర్మపురి, బీఆర్ఎస్ నుండి కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నుండి జువ్వాడి నర్సింగరావు, బీఎస్పీ నుండి పూదరి నిషాంత్‌కుమార్ కార్తీకేయ, లోక్‌తంత్రిక్ జనతాదళ్ నుండి అల్లె పాండురంగ, ఉత్తర రాష్ట్రీయ తెలంగాణ పార్టీ నుండి దండు ధనుంజయ్, ధర్మసమాజ్ పార్టీ నుండి పోడేటి రమేష్, బహుజన్ ముక్తి పార్టీ నుండి దయ్యా రఘువీర్ కుమార్, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నుండి చెన్నమనేని శ్రీనివాస్‌రావు, భారత చైతన్య యువజన పార్టీ నుండి గుయ్యా సాయికృష్ణమూర్తి,



స్వతంత్ర అభ్యర్థులుగా ఆరె రాజేందర్, మానుక ప్రవీణ్, ముత్యం రఘు, ఎండి.రషీద్‌ఖాన్, వేముల విక్రమ్‌రెడ్డిలు పోటీలో నిలిచారన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో స్వయం పరిపాలన దినోత్సవం

**కోనరావుపేట, ప్రభాతవార్త**

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఉపాధ్యాయ వస్త్రదారణలతో చిన్నారులు కేంద్రానికి చేరుకోని, తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. దీంతో చిన్నారులు ఆయా రకాల వస్త్రధారణలో పలువురిని ఆకర్షించారు. ఈ వేడుకల్లో అంగన్‌వాడీ టీచర్ ముధర, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ముగిసిన నామినేషన్‌ల ఉపసంహరణ

### -పశ్చిమ నుండి జంగా రాఘవ రెడ్డి ఉపసంహరణ

### -పశ్చిమలో 5,పరకాలలో 8 మంది విత్ డ్రా



**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:**

జిల్లాలో నామినేషన్‌ల ఉప సంహరణ ముగిసింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ వివరాలు రిటర్నింగ్ అధికారి ఎల్.రమేష్ తెలిపారు.వరంగల్ పశ్చిమలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి జంగా రాఘవరెడ్డి నామినేషన్ ఉపసంహరించుకున్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 6గురు నామినేషన్లు బుధవారం ఉపసంహరించుకు న్నారు.పోటీలో 15 మంది అభ్యర్థులు మిగిలారు. పరకాలలో నామినేషన్ విత్ డ్రాలు ఉపసంహరించుకున్న వారిలో 8 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.దీంతో బరిలో 28 మంది అభ్యర్థులు మిగిలారు.

## ములుగులో ఐదుగురు నామినేషన్‌లు విత్ డ్రా



**ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :**

ములుగు అసెంబ్లీ (109) ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామి నేషన్ వేసిన వ్యక్తుల్లో ఐదుగురు వ్యక్తులు బుధవారం నామినేషన్‌ల ఉపసంహరణ చివరి రోజున ఉపసంహరించుకున్నారు. ఉప సంహరణ చేసిన వారిలో పోరిక పోమా నాయక్, అంగోతు తారక్, బడే విద్యా సాగర్, భూక్య అమర్ సింగ్, మడే పూర్ణిమ లు ఉన్నారు.

# అభ్యర్థి ఎవరైనా కార్యకర్తలు వారే..

**-ప్రచారాలకు తరలివస్తున్న యువకులు,మహిళలు**

**(పరకాల- ప్రభాతవార్త)**

బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఏ పార్టీ అయినా సరే ర్యాలీ నిర్వహించినా..ప్రచారం చేసిన అధిక సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు,కుల సంఘాల సభ్యులు,యువజన సంఘాల సభ్యులు హాజరై ఆ ర్యాలీలను విజయవంతం చేస్తున్నారు.అయితే ఏ పార్టీ,అభ్యర్థి ఎవరు అన్న ప్రశ్న లేకుండా అన్ని పార్టీల ప్రచార కార్యక్రమాల్లో వీరే పాల్గొంటుండడంతో ఓటరు నాడి అర్థం కాక రాజకీయ పార్టీల నాయకులు తలలు పట్టుకుంటున్నారు.పార్టీ ఏదైనా ఆయా పార్టీల నాయకులు ఇస్తున్న డబ్బుల కోసం మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.ప్రదాన పార్టీల అభ్యర్థులు సైతం తమ బల నిరూపణ చేసుకోవడం కోసం ప్రచార కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో మహిళలు యువజన సంఘాల సభ్యులను తరలిసు న్నారు.రాజకీయ పార్టీ ఏది,తమకు సేవ చేస్తున్న నాయకుడా,కాదా అనే అంశాలను పట్టించుకోకుండా కేవలం వారిచ్చే డబ్బుల కోసం వీరు తరలిరావడం అన్ని రాజకీయ పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రచార కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలకు రోజుకు రూ.200 నుంచి కూ.300 వరకు చెల్లిస్తున్నట్లు డబ్బులు పంపిణీ చేస్తున్న నాయకులే బహిరంగంగా సమాచారం ఇస్తున్నారు.ఇక మోటర్ సైకిల్ ర్యాలీల్లో పాల్గొనడానికి వస్తున్న యువతకు ఒక్కో మోటర్ సైకిల్‌కు 500 రూపాయలు,కారుకు 1500 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళలు,యువకులు,కుల సంఘాల సభ్యులు ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకున్నారో లేదో అర్థం కాని పరిస్థితుల్లో పెద్ద ఎత్తున జన సమీకరణతో ప్రత్యర్థులకు దడ పుట్టించాలని తద్వారా తాము గెలుస్తున్నామన్న టాక్‌ను సృష్టించాలని వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు పోటిపడి మరీ ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే అన్ని పార్టీల ప్రచారానికి వారే రావడాన్ని గుర్తించిన స్థానిక ప్రజలు ప్రత్యేకంగా ఈ వ్యవహారంపై చర్చించుకుంటున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,తమ పార్టీ మేనిఫెస్టోలతో పాటు భవిష్యత్తులో నియోజకవర్గ అబివృద్దిని చేయాలనుకుంటున్న అభివృద్ది కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరిస్తే సరిపోయే దానికి ఇలా పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ర్యాలీల ద్వారా ప్రచారం నిర్వహించడం వల్ల అభాసుపాలు కావడం తప్ప ఒరిగేదేమీ లేదని ప్రజలు,ఓటర్లు చర్చించుకుంటున్నారు.




## శ్రీఅయ్యప్ప ఆలయంలో మాలధారణ



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌తో పాటూ 11మంది స్వాములు శ్రీఅయ్యప్ప మాలధారణ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కోరుట్లలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున మాలధారణ చేయడం జరుగుతుంది. నేటి నుండి అయ్యప్ప మాలధారణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**కథలాపూర్, ప్రభాతవార్త**

మండలంలోని దుంపేట్ గ్రామానికి చెందిన సైదు గంగనర్సయ్య అనే వ్యక్తి గత కొన్ని రోజులతో అనారోగ్యంతో మృతి చెందాడు. గంగనర్సయ్య నిరుపేద కుటుంబానికి చెందడంతో అతని భార్య లక్ష్మీ కూలీ పనిచేస్తు ఇద్దరి పిల్లలను పోషించడం ఇబ్బందిగా మారింది. విషయం తెలిసిన జిల్లా సహాయ బృందం ఆధ్వర్యంలో లక్ష్మీ కుటుంబానికి 25కిలోల బియ్యంతో పాటూ 15రకాల నిత్యావసర వస్తువులు, రూ. వెయ్యి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు తీగల నరేష్, రవి, మనోజ్, తునికి గంగనర్యయ్య, ప్రేమ్‌కుమార్, రణధీర్, షాదిక్, అఖిల్, నాగరాజు, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్సాముండా జయంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆద్వర్యంలో బీర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నగదర కార్యదర్శి మాడవేని సునీల్ మాట్లాడుతూ బీర్సా ముండా 1875లో జార ఖండ్ రాష్ట్రంలో జన్మించాడని, క్రిస్టియన్, మైనార్టీ పాఠశాలలో విద్యాభ్యాసం, బ్రిటిష్ వారు రైతుల నుండి శిస్తులను చెల్లించకపోతే వారి భూములను స్వాధీనం చేసుకుంటున్న సందర్భంగా వారికి వ్యతిరేకంగా ఆదివాసుల హక్కుల కోసం అనే ఉద్యమాలు చేసి 1900 సంవత్సరంలో మృతి చెందాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి పవన్, సంజీవ్, అభిరామ్, శివ, పవన్, మణి తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజులను బీసీ ఏ లో కలపొద్దు

**-బీసీఎ పరిరక్షణ హక్కుల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ భయ్యా సాంబమూర్తి**

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

ముదిరాజులను బీసీ ఏ లో కలపొద్దని బీసీఎ పరిరక్షణ హక్కుల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ భయ్యా సాంబమూర్తి అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని గంగపుత్ర సంఘం భవనంలో అధ్యక్షులు గుంటి సంజీవ ఆధ్వర్యంలో జరిగిన బిసి ఏ కులాల హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ భయ్యా సాంబమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిసిఎలో ఉన్న కులాలు కులవృత్తులపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తూ విద్య, వైద్య, ఉద్యోగ పరంగా వెనుకబడి ఉన్నారని, ఇప్పటికి విద్య లేకుండా బీసీఎలోని కులాలు నిరక్షరాస్యులుగా కొనసాగతున్నాం ˘న్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉన్న బీసీ డికి సంబంధించిన ముదిరాజులను బీసీ ఏలో శాస్త్రీయ పద్ధతికి విరుద్ధంగా బీసీఏలో కలుపుతామని కామారెడ్డి సభలో కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి అనడం ఆయనకు బీసీ కులాలపై ఉన్న వివక్షతను తెలియజేస్తుందన్నారు. శాస్త్రీయ కోణంలో, శాస్త్రీయ పద్దతిలో అధ్యయనం చేసిన తర్వాత తీసుకునే నిర్ణయాన్ని రాజకీయంగా ఓటు కోసం కులాల మధ్య చిచ్చు పెట్టడం ఆయనకే చెల్లింద ˘న్నారు. బీసీ డి ఓటు బ్యాంకు కోసం ప్రయత్నించి బీసీఏలో ఉన్న 66 కులాల ఓటు బ్యాంకును దూరం చేసుకుంటారా అని ప్రశ్నించారు. బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయ ఎత్తుగడను మర్చిపోకపోతే బీసీఏ ఐక్యవేదిక కులాలు అనిన కలిసి మరో తిరుగుబాటును చేస్తామని అన్నారు. మా హక్కుల కోసం పోరాడడంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. వెనకబడిన కులాలను చిన్న చూపు చూసి బీసీల మధ్య చిచ్చు పెట్ట వద్దని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ నుండి ముదిరాజులను బీసీ ఏలో కలుపుతామన్ని మాలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో బీసీఏలో ఉన్న సాకలి, మంగలి, బెస్త, మిగలా సంచారజాతి కులాలు అన్ని ఏకమై కాంగ్రెస్ నేతల ఇంటి ముందు ధర్నా చేయడమే నఆకుండా వారి ఇండ్లలో పని చేస్తున్న సాకలి, మంగలి కులస్తులు పనిని బహిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో గంగపుత్ర విద్యావంతుల వేదిక అధ్యక్షులు జీజుల సాగర్ తుంగతుర్తి రమేష్, డోలి స్వామి, మేదరబోయిన శ్రీనివాస్, రాం కిసోర్, డోలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**



ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కన్జ్యూమర్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఠాకూర్ రథన్‌సింగ్ అన్నారు. మండలంలోని స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చైతన్య కరపత్రాలను బుధ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. అలాంటి ఓటును వెళకట్టకూడదన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగిం చినప్పుడే స్వచ్ఛమైన పాలన అందుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్, మహిళా ఉపాధ్య క్షురాలు మైస వసంత, హను మకొండ, వరంగల్ జిల్లా కార్య దర్శులు సర్వేషం, ఈగ సత్య నారాయణ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు ఐక్యం కావాలి



**-ముదిరాజ్‌లు చేయి చేయి కలపాలి**

**దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త**

ముదిరాజ్‌లు చేయి చేయి కలిసి ఐక్యం కావాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ముదిరాజ్‌లను అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముదిరాజ్‌లను ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పెల్ల రమేష్, గ్రామ ఉపసర్పంచ్ నేదునూరి రాజేందర్, వార్డు మెంబర్ ఎద్దు కృష్ణంరాజు, సంఘం డైరెక్టర్ చొప్పరి అశోక్, చొప్పరి స్వామి, తాడబోయిన రాజయ్య, చొప్పరి రవి, తాడబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపులో మేము సైతం అంటూ 10వ వార్డు చిన్నారులు

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపులో మేము సైతం అంటూ 10వ వార్డు చిన్నారులు పాల్గొన్నారు. చిన్నా రులను చూసిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన వారి నానమ్మకు ఇచ్చే 2016 పింఛన్‌లో ఒక పెన్ను ఇక బుక్‌తో పాటు వారికి ఫ్రుట్స్ ప్యాకెట్ మణి ఇవ్వడంతో కేసీఆర్ తాత వచ్చిన తరువాతే ఇలాంటి ఉపయోగపడే పథకాలు సామాన్యులకు చేరినాయని అందుకే కేసీఆర్‌కి ఓటుతో మద్దతు తెలిపి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి కానుకగా పంపుదామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాడెం ఇందిరా, కొమ్మ స్వరుప, మునిగాల పద్మ, దోనాల కవిత, బండి మంజుల, కుక్కల సమ్మక్క, మెడం సౌందర్య, పోశాల సరతి, దండు నరసమ్మ, ప్రతి కంఠం సంగీత, మానగాని కోమల, కొత్తగట్టు యాదమ్మ, చల్ల మంజుల, కడారి అరుణ, కంకి వరమ్మ, మండల సరోజన, పులచేరు లక్ష్మి, కందిమల్ల వెంకట్ లక్ష్మి, ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, కృష్ణ, శెర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్ధన్, గ్యార శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపులో మేము సైతం అంటూ 10వ వార్డు చిన్నారులు

నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త

పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపులో మేము సైతం అంటూ 10వ వార్డు చిన్నారులు పాల్గొన్నారు. చిన్నా రులను చూసిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన వారి నానమ్మకు ఇచ్చే 2016 పింఛన్‌లో ఒక పెన్ను ఇక బుక్‌తో పాటు వారికి ఫ్రుట్స్ ప్యాకెట్ మణి ఇవ్వడంతో కేసీఆర్ తాత వచ్చిన తరువాతే ఇలాంటి ఉపయోగపడే పథకాలు సామాన్యులకు చేరినాయని అందుకే కేసీఆర్‌కి ఓటుతో మద్దతు తెలిపి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి కానుకగా పంపుదామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాడెం ఇందిరా, కొమ్మ స్వరుప, మునిగాల పద్మ, దోనాల కవిత, బండి మంజుల, కుక్కల సమ్మక్క, మెడం సౌందర్య, పోశాల సరతి, దండు నరసమ్మ, ప్రతి కంఠం సంగీత, మానగాని కోమల, కొత్తగట్టు యాదమ్మ, చల్ల మంజుల, కడారి అరుణ, కంకి వరమ్మ, మండల సరోజన, పులచేరు లక్ష్మి, కందిమల్ల వెంకట్ లక్ష్మి, ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, కృష్ణ, శెర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్ధన్, గ్యార శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

### తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల కొరకై స్పెషల్ డ్రైవ్

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చేయుటకు తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ చేపట్టింది. ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నవంబర్ 30 వరకు కలదు. ఆసక్తిగల ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చేయదలచిన వారు, చదువు మధ్యలో మానివేసిన వారు వివిధ రకాల వృత్తులలో ఉన్నవారు ఓపెన్ టెన్త్ చేయవచ్చునని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు, తపోవన్ హైస్కూల్ జగిత్యాల ఏఐ కో ఆర్డినేటర్ అనుమల్ల శ్యామ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు 9849266786ను వెంటనే సంప్రదించండి.

### రవీంద్ర ప్లే స్కూల్‌లో అంబరానంటిన బాలల దినోత్సవ వేడుకలు



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలోని స్థానిక రవీంద్ర ప్లే స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల నిర్వాహకులు సుమన్‌రావు, కిషన్, పాఠశాల డైరెక్టర్స్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు, వివిధ దేవతలు స్వాతంత్ర్య సమరయోధులు, కార్టూన్ పక్షులు, జంతువుల వంటి వివిధ వేషదారణలు, చిన్నారులు రోడ్ సేఫ్టీ, రైతు ప్రాముఖ్యతను గురించి చేసిన నాటికలు పోషకులను మంత్రముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బి. శ్రీధర్‌రావు, బి. హరిచరణ్ రావు, కె. సుమన్‌రావు, జె. రాజు, జె. మౌనిక, కె. కిషన్‌లతో పాటు పోషకులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ధర్మపురి అసెంబ్లీ బరిలో 15 మంది అభ్యర్థులు

**ధర్మపురి, ప్రభాతవార్త :**

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గం నుండి 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ధర్మపురి నియోజకవర్గ ఎన్నికల అధికారి దివాకర్ తెలిపారు. ఎమ్మెల్యే పోటీ కోసం 18 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా బుధవారం ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. నామినేషన్లను ఉపసంహరించుకున్న వారిలో రాయిల్ల రవికుమార్, దేవి అంజలి, అనంతుల లక్ష్మణ్‌లు ఉండగా మిగతా 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

### యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

**ధర్మపురి, ప్రభాతవార్త :**

యమ ద్వితీయ పర్వదినం సందర్బంగా ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో అర్చకులు బుధవారం రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి మన్యసూక్తం, ఆయుష్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అలాగే ఆయుష్య హోమం, హారతి, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, సూపరిండెంట్ కిరణ్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సిఎం కెసిఆర్ అభివృద్ధి కొనసాగాలంటే... బిఆర్ఎస్‌కే ఓటేయ్యాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :** అన్ని వర్గాల సంక్షేమం రైతులు పంట సాగు చేయడానికి పెట్టుబడి సాయం, సాగునీరు, నిరంతర కరెంట్, పంటకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేసిన సిఎం కెసిఆర్ అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని ప్రజలు ఆపద అని ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా చేతనైనా సాయం చేశానని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన వారికి గ్రామాల్లోని మహిళలు మంగళహారతులు ఇచ్చి బొట్టు పెట్టి స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో కండువ వేసుకుని ఉన్న చిన్నారిని ఎత్తుకుని నడవలేని వృద్ధులు ప్రచారంలో పాల్గొన్న వారి వద్ద ఆశీర్వాదం తీసుకుని యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏళ్లల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గ్రామాల్లో తాగునీరు, సిసి రోడ్లు, క్రీడా మైదానాలు, స్మశాన వాటికలు, పెన్షన్లు, నిరంతర విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సిఎం సహాయనిధి, రైతు బంధు, రైతు భీమా, ఋణమాఫీ వంటి సంక్షేమ పథకాల అమలు చేసి గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. 60సం.లు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పాలనలో రైతులు పంట సాగుకు నీరు, కరెంట్ లేక పని కోసం వలసలు వెళ్ళిన రోజులు ఉన్నాయని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని మహిళలకు జన్‌ధన్ బ్యాంక్ ఖాతాల్లో వేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెంచం, నిరుద్యోగులకు ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మభ్యపెట్టారన్నారు. బిజెపి అభ్యర్థి ఎంపిగా గెలిచిన నాలుగున్నర ఏళ్ళల్లో ఒక్కసారి కూడ రానివాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వచ్చి గెలిపిస్తే అది చేస్తా ఇది చేస్తానని గొప్ప ప్రసంగాలు చేస్తున్న వారిని మాయ మాటలకు మోసపోవద్దన్నారు. పది సంవత్సరాలుగా సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, ఆయా పార్టీల నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించాలని, కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్‌లు ముద్దం సుగుణ–రాజేష్, గజ్జెల నరేష్, జరుపుల శ్రీనివాస్, చౌట్‌పల్లి లావణ్య–అంజయ్య, ఉపసర్పంచ్‌లు పాలెపు రాజగంగారాం, నేరేళ్ళ శ్రీధర్, పార్టీ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, పుల్ల జగన్‌గౌడ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# పల్లె దావఖానలో ప్రజలకు అందని వైద్యం

## -వార్త ఎఫెక్ట్

-స్పందించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ కృష్ణ కుమారి

-శాఖ పరంగా ఏఎన్ఎంకు మెమో జారీ

**చింతపల్లి ప్రభాతవార్త:** చింతపల్లి మండలం విటీ నగర్ పిహెచ్సి పరిధిలోని పోలేపల్లి పల్లె దావఖానాలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం సమయపాలన పాటించ కుండా తన విధులను సక్రమంగా నిర్వర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రశ్నించిన ప్రజలపై వితండవాదం చేస్తున్న ఏఎన్ఎంపై బుధవారం ప్రభాత వార్త పత్రికలో "పల్లె దావఖానలో ప్రజలకు అందని వైద్యం" అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ కుమారి స్పందించారు. బుధవారం పోలేపల్లి సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎన్ఎంకు మెమో జారీ చేయాలని విటీ నగర్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీ కృష్ణను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, దావఖనకు వచ్చే



రోగుల పట్ల సత్ప్రవర్తన లేకుండా నాణ్యమైన వైద్యం అందించని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారి వెంట విటీ నగర్ వైద్యాధికారి వంశీ కృష్ణ, హెచ్ఈఓ వివి చారి, దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ హెచ్ఈఓలు కృష్ణ స్వామి, ఖలీల్, సూపర్‌వైజర్ అమృతమ్మ ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకు అందరు సహకరించాలి

– శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోండి

– గ్రామాల్లో పోలీస్ నిఘా పటిష్టంగా ఉంటుంది

– అవాంఛనీయ సంఘటనలకు కారణమైన వారిపై కఠిన చర్యలు ఉంటాయి

**చింతలపాలెం నవంబర్ 15 ప్రభాతవార్త**

రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు కోదాడ డీఎస్పీ ప్రకాష్‌యాదవ్ సూచించారు. రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా బుధవారం మండల పరిధిలోని తమ్మవరం గ్రామంలో సమావేశం నిర్వహించారు. అంతకుముందు పోలీస్ కేంద్ర బలగాలతో గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలు, పోలీసులతో నిఘా పటిష్టం చేస్తామని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు ప్రలోభాలకు గురవ్వకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు



కోవాలన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక గ్రామాలైన తమ్మవరం, పీక్లానాయక్ తండా, కిష్టాపురం, నక్కగూడెం, చింతలపాలెం, గుడిమల్కాపురం గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంటున్నారు. అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటినిప్రజలు గమనించి సజావుగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరారు. కోదాడ రూరల్, సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్‌కమలాకర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు హాజరయ్యారు.

# మెట్‌పల్లి వార్త



## అభివృద్ధిని గుర్తించండి...

### మరోమారు బిఆర్ఎస్‌కు ఓటేయండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన

**మెట్‌పల్లి – ప్రభాతవార్త :** కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు గెలిచి అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేశారని మరోమారు బిఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన ఎన్నికల ప్రచారంలో తెలిపారు. బుధవారం పట్టణంలోని 1, 2వ వార్డుల్లో తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాదిరిగానే తనయుడు కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తారని బిఆర్ఎస్‌కు ఓటు వేసి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్లు మార్గం లక్ష్మి హనుమాన్లు, ఎనుగందుల వనజ, ఉజగిరి లక్ష్మి, కో ఆప్షన్ గైని లావణ్య, నాయకులు జరుపుల భారతి నాయక్, జక్కని బాబు, గజం రవి, ఒజ్జల శ్రీనివాస్, వేముల ప్రభాకర్, రంగన్న, టిఆర్ఎస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం



**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండల కేంద్రంలోని హరాహరిసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్ కుమారుడు మారుతి జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .. తన కుమారుడి జన్మదినం సందర్భంగా అయ్యప్ప దీక్షాధారులకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అయ్యప్ప స్వామి దీవెనలు తమ కుమారుడు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు నల్లపాటి ప్రమీల, ఆయల కమిటీ సభ్యులు, మాలదారులు పాల్గొన్నారు.

## ఆకాశ దీపోత్సవం

**నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:**

కార్తీక మాసంలో భాగంగా నడిగూడెం, సిరిపురం, రత్నావరం గ్రామాల్లోని శ్రీకోదండరామ స్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్సవ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించి వత్తులు వెలగించారు. ఆకాశ దీపోత్సవంలో నూనెను వేసి కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. కార్తీక మాసంలో దీపానికి అధిక ప్రాధాన్య త ఇస్తారు. ఈ క్రమంలోనే నెల రోజుల పాటు ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహిస్తుండటంతో భక్తులు పాల్గొని భక్తి పారవశ్యాన్ని చాటు కుంటున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## ముదిరాజ్‌లు ఐక్యం కావాలి

**దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త**

ముదిరాజ్‌లు చేయి చేయి కలిపి ఐక్యం కావాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. మత్స్య కారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ముదిరాజ్‌లను అన్ని రంగాల్లో ముందుండాల న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముదిరాజ్‌ల ను ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పెల్ల రమేష్, గ్రామ ఉపసర్పంచ్ నేదునూరి రాజేందర్, వార్డు మెంబర్ ఎద్దు కృష్ణంరాజు,తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలన దినోత్సవం

**నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. వివిధ పోస్టులల్లో విద్యార్థులు చక్కగా విధులను నిర్వహించారు. ముగింపు సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవ ప్రాధాన్య తను తెలిపారు. విద్యార్థులు చక్కగా పాఠాలను బోధించడాన్ని చూసి అభినందించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించుకునేందుకు కృషి చేయాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధాయులు రామదాసు, ఉపాధ్యాయులు శారద, నాగలక్ష్మి, సునీతకుమారి, చిన్నప్ప, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:**



మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు ముస్కు వెంకయ్య సంతాప సభ బుధవారం పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వెంకయ్య మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. మండలంలో పార్టీ పటిష్టతకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోరట్ల శ్రీనివాస్, వెంకటనారాయణ, వినోద్, ప్రసాద్, శ్రీను, వీరస్వామి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మలయ్యయాదవ్ గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

**మునగాల ప్రభాతవార్త:**



బుధవారం కలకోవ గ్రామంలో కోదాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుకై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మల్లయ్య యాదవ్ అహర్నిశలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకొని నిత్యం ప్రజల కోసం పాటుపడిన నాయకుడు కోదాడ నియోజక వర్గంలో భారీ మెజారిటీతో గెలవాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీసీ యువజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు, మండల బీఆర్ఎస్ నాయకులు గన్నా నర్సింహారావు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు మునగలేటి వీరబాబు, తొండల లింగయ్య, పనస వీరయ్య, అమరగాని వీరభద్రం, ముదిగొండ సైదులు, పనస శ్రీను, మామిడి మైసయ్య, తొండల ఉపేందర్, అనంతు శ్రీనివాస్, మునగలేటి నాగయ్య, మునగలేటి శేఖర్, కుక్కడం సైదులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్పిటిసి సింగ్‌లాల్ పార్టీని వీడటం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదు

**-ఆరూరిని కలిసి మద్దతు ప్రకటించిన ఎస్టీ ప్రజాప్రతినిధులు**



**పర్వతగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త**

పర్వతగిరి సింగ్‌లాల్ పార్టీ మారడం వల్ల బిఆర్ఎస్ పార్టీకిగాని ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కి గాని ఎలాంటి నష్టం లేదని పర్వతగిరి మండల ఎస్టీ గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. బుదవారం హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు నాయకులు ఆరూరి రమేష్‌ని కలిసి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. సింగిలాల్ పార్టీని వీడటం వల్ల నష్టం కంటే లాభమే ఎక్కువ అని అన్నారు. ఆరూరి రమేష్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పర్వతగిరి మండల ఎస్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లునావత్ కమల పంతులు, వెంకన్న నాయక్, జితేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యాకాంతం, జిల్లా నాయకుడు యుగేందర్‌రావు, ఎస్టీ గ్రామపంచాయతీల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం బిజెపితోనే సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

**పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త**



టిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత లేదని బిజెపి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తెలిపారు. బుదవారం పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 50మంది మహిళా నాయకురాళ్లు మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీతో మహిళలకు ఎంటువంటి మేలు జరగలేదని మహిళలకు సంక్షేమం, అభివృద్ధి పథకాలు బిజెపితోనే సాధ్యమని మహిళా శక్తిని గుర్తించి ప్రధాని నరేంద్రమోడి 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారని మహిళా శక్తికి నిరూపించుకునే సమయం ఆసన్నమైందని ఈ సారి పరకాల ప్రాంత ప్రజలు బిజెపిని గెలిపించాలని పిలుపునిచ్చారు. నరేంద్రమోడి మూడోసారి ప్రధానమంత్రిగా చూడాలని మహిళలు బలంగా కోరుకుంటున్నట్లు, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా సమస్యలను పట్టించుకోవడం లేదని దుర్మార్గమైన పాలన నడిపిస్తున్నారని పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు అతలాకుతలం అయ్యాయని, పరకాల ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఈ చేరికలు అందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, సంఘం పురుషోత్తం, వెళిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

# మూడు నామినేషన్ల ఉపసంహరణ

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

శాసన సభ ఎన్నికల ప్రక్రియకు నామినేషన్ల ఉపసంహరణ గడువు బుదవారం కాగా ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహ రించుకున్నారు. వీరిలో ఇండిపెండెంట్ అభ్యర్థులైన ముస్కెఅమర్ నూనె అనిల్‌కుమార్, గడ్డం అంజనేయులు తమ నామినేష్లను ఉపసంహరి ంచుకున్నారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 19మంది భరిలో నిలువగా వీరిలో ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో 16మంది బరిలో ఉంటున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## బీఆర్ఎస్ వీడిన మాజి మున్సిపల్ చైర్‌పర్సన్




**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ మాజి మున్సిపల్ చైర్‌పర్సన్ సామాల పావని,కౌన్సిలర్ రాపెల్లి దేవదాస్,చందన, బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో బుధవారం చేరారు.ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో మాజి చైర్‌పర్సన్ అని సరైన గుర్తింపు లేదని అన్నారు.4 సంవత్సరల నుండి కార్యకర్తలకు ఉన్న సమాచారం అందించడం లేదని అన్నారు. బిఆర్ఎస్‌లో కేవలం నలుగురి తో ఇతరులకు ఎలాంటి గుర్తింపు ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,స్వరుప, నాగుల సత్యనారయణ, లక్ష్మినారయణ, గోలి వేంకటరమణ, మాన్య ప్రసాద్, వైద్య శివప్రసాద్, కాముని వనిత,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

ప్రతి ఓటరు తప్పని సరిగా తమ ఓటు హక్కు ను వినియోగి ంచుకో వాలని రాష్ట్ర కన్స్యూమర్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఠాకూర్ రతన్ సింగ్ అన్నారు.బుధవారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర కన్స్యూమర్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఓటింగ్ శాతాన్ని పెంచే చైతన్య కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఠాకూర్ రతన్ సింగ్ మట్లాడుతూ ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీల నాయకుల ప్రలోభలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.మంచి సేవా భావం కలిగిన నీతి నిజాయితీ నాయకుని ఎన్నుకొని మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు.రాష్ట్ర కన్స్యూమర్ ఫోరమ్ కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ అందరూ స్వేచ్ఛగా నిర్భయంగా ఓట్లు వేయండి,వేయించండి.పోలింగ్ శాతాన్ని పెంచండి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యక్షురాలు మైస వసంత, హన్మకొండ జిల్లా కార్యదర్శి సర్వేశం, రాష్ట్ర ఆహా తనిఖీ మెంబర్, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్, ఐపిసి కో ఆర్డినేటర్ ఏ శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఐ.శివ, నాగ శ్రీను, వైస్ ప్రిన్సిపాల్ టి.రమేష్, లెక్చరర్లు, జె.లకన్ సింగ్, ఎం.నరేందర్ మరియు కాలేజీ విద్యార్థిని పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

చెన్నారావుపేట, , ప్రభాతవార్త: ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కన్జ్యూమర్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఠాకూర్ రథన్‌సింగ్ అన్నారు. మండలంలోని స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చైతన్య కరపత్రాలను బుధ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. అలాంటి ఓటును వెళకట్టకూడదన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగిం చినప్పుడే స్వచ్ఛమైన పాలన అందుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్, మహిళా ఉపాధ్య క్షురాలు మైస వసంత, పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేట మునిగినట్టే

### దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్‌ను నమ్మవద్దు

### తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతుంది సిఎం కెసిఆర్

### రామగుండంలోని ప్రతి ఆడ పడుచు ఆరోగ్యంగా ఉండాలి

### రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ, పేదల పాలిట దేవుడిగా నిలిచారని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై మాట్లాడారు. ఎన్నికలు రాగానే దొంగ మొక్కులు మొక్కుతూ లేని పోని వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాలు బుగ్గిపాలవుతాయని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సంక్షేమ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి మద్ధతుగా నిలవాలని ఆయన కోరారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆయా పార్టీల కుళ్ల కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సిఎం కెసిఆర్ గొప్ప ఆలోచనతోనే రాష్ట్రంలో అన్ని వర్గాలు సంక్షేమ బాటలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. తనను నమ్మించి నన్ను గెలిపించిన రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం జిల్లాలో ఏర్పాటు కావాలి ్సన మెడికల్ కాలేజీను రామగుండంలో ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రామగుండం నియోజక వర్గంలోని ప్రతి ఆడ పడుచు ఆరోగ్యంగా ఉండాలని, అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలతా అరిగోస పడ్డారని, వారిని నమ్మితే గోస పడుతామని, మోసపోతామని అన్నారు. తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు. సిఎం కెసిఆర్ రుణం తీర్చుకోవాలని, ముచ్చటగా మూడవ సారి కెసిఆర్‌ను సిఎం చేయాలని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలందరూ ఆశీర్వాదం అందించాలని అన్నారు. ఈ నెల 18వ తేదీన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మంత్రి కెటిఆర్ రోడ్ షోలో ఈ ప్రాంత ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జక్కుల తిరుపతి, మేకల సమ్మయ్య యాదవ్, సింహాచలం రత్నాకర్, ముప్పిడి సత్యప్రసాద్, మోహిద్ సన్ని, మేకల అబ్బాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, స్వప్న తదితరులున్నారు.





## పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరిన టిబిజికెఎస్, హెచ్ఎంఎస్ నాయకులు

### సింగరేణి కార్మికులకు అండగా ఉంటాను: రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

జిడికె 1వ ఇంక్లయిన్‌కు చెందిన టిబిజికెఎస్, హెచ్ఎంఎస్ నాయకులు రాదండి బాలయ్య, సారయ్య, సర్దార్ సింగ్, సంతోష్ రెడ్డి, బద్రు, రాము, సమ్మిరెడ్డిలతోపాటు దాదాపు 150 మందికి పైగా సింగరేణి కార్మికులు బుధవారం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధర్మంపై ధర్మరం గెలవాలని, ఈ ప్రాంతం అభివృద్ధి కావాలని, కాంగ్రెస్ పార్టీలో చేరిన టిబిజికెఎస్ నాయకులకు, సింగరేణి కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత బిడ్డగా పోరాటం చేస్తున్నానని అన్నారు. సింగరేణి కార్మికులు మాట ఇచ్చే మాట నిలబెట్టుకుంటారని తెలిపారు. సింగరేణి ప్రైవేట్ పరం చేయడానికి మద్ధతు తెలిపిన పార్టీలు నాటకాలు ఆడుతూ మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని, వారికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు. సైనికుడిగా ఇచ్చిన గౌరవం సింగరేణి కార్మికులకు ఇచ్చే విధంగా చేస్తామని అన్నారు. ఆదాయ పన్ను మినహాయింపు చేస్తామని, సొంతింటి కళ నెరవేరుస్తామని, మారు పేర్ల సమస్యను కూడా పరిష్కరిస్తూ, కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకు రాలేదని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి మీ సమస్యలపై ప్రశ్నించే గొంతుగా ఉంటానని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ చేరికలు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు ఉన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలి

### అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 17శాతం లోపు తేమ, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్ధతు ధరపై కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సిఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకొని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోలు సమయంలో రైస్ మిల్లర్లు ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం దించుకోవాలని, నాణ్యత పేరుతో ఎటువంటి కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## బొగ్గు తరలింపు అసలు పాత్రాదారులు ఏమయ్యారు

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని బసంతనగర్ రాఘవాపూర్ రైల్వే స్టేషన్ కేంద్రంగా సింగరేణి బొగ్గు అక్రమ రవాణా విషయంలో అసలు పాత్రదారులు కనుమరుగు అయ్యారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. గోదావరిఖని సింగరేణి జిడికె 11 నుంచి కర్ణాటక రాష్ట్రంలోని థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు రవాణా అవుతుంటుంది. రాఘవాపూర్ రైల్వే స్టేషన్ కేంద్రంగా ఇక్కడ వ్యాగెన్ లోడింగ్ పాయింట్ ఏర్పాటు చేశారు. సింగరేణి నుంచి టిప్పర్ల ద్వారా వస్తున్న బొగ్గును అన్‌లోడ్ చేసి, వ్యాగెన్‌లోకి లోడింగ్ చేసి కర్ణాటకలోని పవర్‌ప్లాంట్‌కు పంపిస్తారు. గత రెండుసంవత్సరాల పైగా బొగ్గు రవాణా రాఘవాపూర్ రైల్వే స్టేషన్ కేంద్రంగా నడుస్తుంది. గత ఆదివారం జిడినగర్‌కు చెందిన హసన్ అనే వ్యక్తి బొగ్గు అక్రమంగా ఇటుక బట్టిలకు తరలిస్తూ పట్టుబడ్డాడు. కానీ గోదావరిఖని ఎస్అండ్‌పిసి సెక్యూరిటీ కాంట్రాక్టర్ నర్సింగ రావుపై, లారీ డ్రైవర్ కార్తీక్‌పై ఫిర్యాదు చేయడంతో పెద్దపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయంలో అసలు పాత్రదారులు వేరే ఉన్నారు అనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి సంస్థకు చెందిన కొంత మంది బయటి వ్యక్తులతో చేతులు కలిపి టిప్పర్ల ద్వారా వస్తున్న బొగ్గును ఇటుక బట్టీలకు అమ్ముకుంటున్నారు. మరి పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో పట్టుబడ్డ వారిని వదిలేసి, కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేశారని కాంట్రాక్టర్ ఆరోపిస్తున్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన కోటి 51లక్షల 16వేల 860 రూపాయయల్లో

### కోటి9లక్షల 16వేల 860 రూపాయల విడుదల

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 51లక్షల 16వేల 860 రూపాయల్లో, కోటి 9లక్షల 16వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్ ముజమ్మిల్ కాన్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ కాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 51లక్షల 16వేల 860 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ, కోటి 9లక్షల 16వేల 860 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించినందు 42లక్షల రూపాయల నగదు విడుదల చేయలేదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సివిజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 137 ఫిర్యాదు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1339 ఫిర్యాదు వచ్చాయని, వాటిని పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు.



# రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందినటువంటి విద్యార్థులు ఎన్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థులకు తప్పనిసరియని, అందులో పాల్గొనడం ద్వారా విజయాలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లా గోదావరఖనిలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి.సహస్ర 8వ తరగతి, ఎన్.నిషితాల్ 8వ తరగతి బాలల అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, అండర్ 14 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు కె.రిషి రెడ్డి 7వ తరగతి, పి.శ్రీయాన్ష 8వ తరగతి, డి.శ్రేయన్ 8వ తరగతి అసమాన ప్రతిభను కనబర్చి త్వరలో మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్‌లో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం హర్షించదగ్గ విషయమని, విజేతలకు పుష్పగుచ్ఛలతో పాటు అర్హత



పత్రాలను ప్రధానం చేసి, జాతీయ స్థాయి సైతం ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓఎల్ఎల్ స్కిల్ టైటాన్ గ్రాండ్ ఫైనల్ గోల్డెన్ టికెట్ గెలుచుకున్న పారమిత విద్యార్థిని




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు శాస్త్రీయ ఆవిష్కరణలో ఆమె చేసిన కృషికి ఓఎల్ఎల్ సీఎన్ఎన్ టీవీ 18 స్కిల్ టైటాన్ 2023 గ్రాండ్ ఫినాలేలో పాల్గొనేందుకు ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ టిక్కెట్‌ను గెలుచుకుందని, ఈ కార్యక్రమానికి దేశం మొత్తం నుండి 8 మంది ఎంపికవ్వగా తెలంగాణ నుండి శుభశ్రీ ఒక్కతే ఎంపికయ్యిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. గ్రాండ్ ఫినాలే నవంబర్ 17 నుండి 18 వరకు ముంబైలోని సీఎన్ఎన్ టీవీ 18 స్టూడియో హెడ్ క్వార్టర్‌లో జరుగుతుందని, ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ యాజమాన్యంలోని నెటవర్క్ 18 మీడియా గ్రూప్, ఓఎల్ఎల్ కంపెనీ సహకారంతో గ్రాండ్ ఫినాలే నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు సీఎన్ఎన్ టీవీ 18 స్కిల్ ట్యాంక్ గ్రాండ్ ఫినాల్‌కు ఎంపికైన శుభ శ్రీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా, నైతికంగా, నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి






**- రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలి**

**- జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,నైతికంగా,నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.బుధవారం రోజున ఐడివోసిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల పరిశీలకులతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు భయం లేకుండా,ప్రలోబాలకు లొంగకుండా,వ్యక్తిగత దూషణలకు పాల్పడకుండా నిర్భయంగా ఓటు వేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు వివరించాలని సూచించారు. డబ్బు, మద్యం, బహుమతులు తదితర ఏ రూపేనా తీసుకున్నా,ఇచ్చినా వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈనెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి శాసనసభ నియోజకవర్గాల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగానికి తోడ్పాటు అందించాలని అన్నారు. జిల్లాలో ఈనెల10వ తేది నాటికి 6,99,203 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 3,37,919 పురుషులు,3,61,254 మంది మహిళలు, 30 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారని తెలిపారు.జిల్లాలో 785 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,అందులో కోరుట్ల నియోజకవర్గాల్లో 262,జగిత్యాల నియోజకవర్గంలో 254,ధర్మపురి నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు.ఓటర్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఉచితంగా,ఇతర పార్టీలకు సంబంధిత ధర చెల్లించినచో జాబితాను అందజేస్తామని తెలిపారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సువిధ యాప్ ద్వారా రాజకీయ పార్టీలు ప్రచార,ఇతర అనుమతులకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.సి విజిల్ యాప్ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థులు ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.ప్రచార కరపత్రాలు,పోస్టర్లు,స్టిక్కర్లు,ఫ్లెక్సీలు,తదితర ప్రచారానికి సంబంధించిన వాటికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ముందస్తు అనుమతి పొందాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 64 నామినేషన్లు రావడం జరిగిందని,ఇందులో కోరుట్లలో 25,జగిత్యాలలో 21,ధర్మపురిలో 18 నామినేషన్లు రావడం జరిగిందని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గంలో పలు కారణాల వల్ల 5 నామినేషన్లు రిజెక్టు కావడం జరిగిందని,ఒక నామినేషన్ అభ్యర్థి ఉపసంహరించుకోవడం జరిగిందని,జగిత్యాలలో 2 నామినేషన్లు పరిశీలనలో తొలగించడం జరిగిందని వివరించారు.పార్టీల ప్రతినిధులకు కరదీపికలను ప్రవర్తన నియమావళి,తదితర ఎన్నికలకు సంబంధించిన పుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు.అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఏ రోజుకు ఆ రోజు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని,10 వేల రూపాయలలోపు లావాదేవిలను నగదుగాను,10 వేలకు రూపాయలకు మించి జరుపు లావాదేవీలను డిజిటల్ పద్దతిలో నిర్వహించాలని పేర్కొన్నారు.అభ్యర్థులు వారికి సంబంధించిన క్రిమినల్ కేసుల వివరాలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 3 సార్లు తప్పనిసరిగా ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లాలో 221 మంది సర్వీస్ ఓటర్లకు ఇటిపిబిఎస్ రూపంలో పంపడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఫారం-12 ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.80 ఏళ్లకు పైబడిన వయోవృద్ధులకు,40 శాతం పైబడిన దివ్యాంగులకు ఇంటి నుండే ఓటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఫారం-12 డి ద్వారా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.జిల్లాలో ఓటరు సహాకార పత్రాలను,ఓటరు గైడ్‌లను నేటి నుండి ఈనెల 25 వరకు బూత్‌స్థాయి అధికారుల ద్వారా పంపిణీ చేస్తూ ఆయా ఓటర్ల సంతకాలను రిజిస్టర్లో తీసుకోవడంతో పాటు ఆ ఇంటిలో ఓటర్ల వివరాలు, మరణించిన, శాశ్వతంగా, వెళ్లిపోయినా వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులకు ఏమైనా ఫిర్యాదులు చేయదలిస్తే 1950, టోల్‌ఫ్రీ నెంబర్ 18004257620, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని అన్నారు.జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాల పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువబడిన నాటి నుండి జిల్లా యంత్రాంగం ఎన్నికల విధులను నిర్వహిస్తున్నదని, ఏదైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే తెలియ జేయవచ్చని అన్నారు. వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ మాట్లాడుతూ అభ్యర్థి ప్రచారానికి సంబంధించిన ఖర్చుల వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, సుధీర్, రఘువరన్, శ్రీనివాస్, భీమ్‌కుమార్, మాస్టర్ ట్రైనర్, తిరుపతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# రాజకీయ.. పాలి.. పగ

**- పంతం నీదా... నాదా.. ఆ అభ్యర్థిని ఓడించేందుకు వందకోట్లయిన ఖర్చు చేస్తా..?**

**- అర్ధరాత్రి రహస్య సమావేశాలు**




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తరాలు మారిన.. రాజకీయంగా పాలి పగలు పల్లెలలో అంతరించి పోవడం లేదు.. తాతలు పోయారు.. తండ్రులు పోతున్నారు.. మూడోతరానికి వచ్చింది.. అయిన ఆ గ్రామంలో రాజకీయంగా ఆ పాలి పగలు.. పొగసూరుతునే ఉన్నాయి.. పూర్తి వివరాల్లోకి వెళ్తే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఒక గ్రామంలో మూడు తరాలుగా ఆ వంశంలో ఏ పగలు.. ఏ ద్వేషాలు ఆనాడు ఏం చోటు చేసుకున్నాయో.. ఎవరి మనస్సులు గాయపడ్డాయో.. ఆకాలం వారికి తెలుసు.. ఈనాడు జరుగుతున్న అసెంబ్లీ రాజకీయ పోటీలో ఆ అభ్యర్థిని ఎంత ఖర్చు అయిన పర్వాలేదు.. ఓడించి తీరాలి.. అదే పంతం.. అదే పగ.. కొనసాగుతూనే ఉంది. రెండు రోజుల క్రితం నియోజకవర్గంలోని ఒక రహస్య ప్రదేశంలో పేరు మోసిన ఒక ప్రజా ప్రతినిధి, మరోక లెజెండర్‌గా పేరుగాంచిన మరో కింగ్ మేకర్ నిన్న మొన్నటి వరకు ఒక రాజకీయ పార్టీని భుజాన వేసుకుని, ఆ పార్టీని గెలిపించడానికి తన వంతుగా సాయశక్తుల కృషి చేసారు. ఎక్కడ పొరబుచ్చాలు వచ్చాయో.. ఏమో కానీ, ఎవ్వరికి ఊహించని విధంగా మరో రాజకీయ పార్టీ అభ్యర్థి ఆయన గడప తొక్కి రాజకీయంగా సహకారం ఆశించడంతో, అక్కడ అనేక రాజకీయ కోణాలు చోటు చేసుకున్నాయి. ఆ ఇద్దరి అతిరథ మహారథుల కలయికలో పలువురు ప్రజాప్రతినిధులు, పలువురు క్రీయశీల నాయకులు ఉన్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఆయన ఈ నియోజకవర్గానికి ఒక లెజండర్ గానే.. ఆశించే వారికి అడిగినంత సహాయం చేసేవాడే.. కానీ, ఆ మూడు తరాల పగలు.. ప్రతికారాలు ఏం ఉన్నాయో.. కానీ, రాజకీయంగా ఒక పార్టీకి చెందిన అభ్యర్థిని ఓడించి తీరాలన్న తపన.. ఆ కసి.. వంద కోట్లయిన ఖర్చు చేస్తానన్న ఆ మాటలు నియోజకవర్గంలో శికార్లు.. పుకార్లు చేస్తున్నాయి..? ఇంతకి ఈ రాజకీయ దిగ్గజాలు కేవలం రాజకీయంగా గెలుపు ఓటముల కోసమే.. వారు బేటి అయ్యారు. ఈ సన్నివేశంలో కత్తులు.. ఖడ్గాలు.. తుపాకులు.. రక్తపు మరకలు.. దాడులు ప్రతిదాడులు ఏమి లేవు.. కేవలం కనుచూపుతోనే ఆ అభ్యర్థి రాజకీయంగా ఓటమిపాలు అవడమే ఆ ఇరువురి నేతల లక్ష్యమటా.. బహుశా ఇలాంటి రాజకీయాలు కడప జిల్లా పులివెందుల ప్రాంతంలో ఉంటాయో.. ఉండవో.. తెలిదు.. ఇక్కడ మాత్రం రాత్రి 10గంటల వరకు ఒక రాజకీయ పార్టీ, అర్ధరాత్రి 12గంటల తర్వాత మరో పార్టీ. ఇక్కడ పార్టీలు మారుతున్నాయి.. పంతాలు.. ప్రతికారాలు మాత్రం మారడంలేదు.. అలాంటి రాజకీయ కక్షల కారపణ్యాలు, కొట్టుకోవడాలు, చంపుకోవడాలు.. హుజురాబాద్ రాజకీయ చరిత్రలోనే లేదు.. ఇంతకి ఆ లెజెండర్ ఎమ్మెల్యే అభ్యర్థి కాడు.. రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి అవుతాడో కాదో.. తెలియదు. కానీ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలలో జరిగి తీరాల్సింది ఆ అభ్యర్థి ఓటమి.. ఈ విషయంపై సర్వత్ర చర్చ జరుగుతుంది. పోటీలో ఉన్న 22 మంది అభ్యర్థులలో ఎవరు గెలిచిన పర్వాలేదు.. ఆ ఒక్కడు గెలవకూడదని, ఆ ఇరువురు నేతల రహస్య మంతనాలట.. ఇంతకి వారు సాధించేది ఎంటి..? ప్రజాస్వామ్యంలో ఒక్క ఓటు ఎక్కువ వచ్చిన వారు విజేత.. ఒక్క ఓటు తక్కువ వచ్చిన వారు పారాజితుడు.. ఇది భారతీయ చట్టం. ఆ ఒక్క వ్యక్తిని ఓడించడంలో వారు పొందే ఆనందం ఏమిటి..? ఓటమి... గెలుపు అనేది ప్రజల దయ.. భగవంతుని దయ.. ఆ ఒక్కడిని ఓడించడానికి ఇంత రాజకీయాలు అవసరమంటారా..? వంద కోట్ల రూపాయలు ఖర్చు చేయవల్సిన అవసరం ఉందటారా.. నియోజకవర్గ అభివృద్ధికి వందకోట్లు దానం ఇస్తే.. ప్రజలు జీవితాంతం తలుచుకుంటారు.. నీ ప్రాంతంగా భావిస్తున్న హుజురాబాద్ అభివృద్ధి చెందుతుంది. ఇంతకి హుజురాబాద్‌లో రానున్న 15రోజుల్లో ఏం జరగబోతుందో.. చెప్పలేని రాజకీయ రంగులు పులుముకుంటున్నాయి. పంతం నీదా..? నాదా..? అనే పంతాలు పట్టింపులు వద్దే వద్దు.. ప్రజల ఆశీస్సులు ఉంటేనే నాయకులు అవుతారు. 2021 అక్టోబర్ ఉప ఎన్నిక కంటే ఇప్పుడు జరుగుతున్న ఈ సాదారణ ఎన్నిక అంత గొప్ప ఖర్చుతో కూడినదా..? అందులో ఇసమంతైన కాదు.. ఆనాడు అన్ని రాజకీయ పార్టీలు పెట్టిన ఖర్చు బ్రిటిష్ పార్లమెంట్ ఎన్నికలు పెడితే ఎంత ఖర్చు అవుతుందో.. అంత ఖర్చు అవుతుందని రాజకీయ విశ్లేషకులు ఆనాడే తేటతెల్లం చేసారు. మన నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని మనమందరం కోరుకుందాం.

# ఆగమై ఓటేస్తే గోసపడతాం..

## సంక్షేమానికి పెద్దపీట వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం.. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి




**కమలాపూర్, ప్రభాత వార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్, బిజెపి చెప్పే అబద్దాలను నమ్మి ఆగమై ఓటేస్తే రానున్న కాలంలో గోస పడక తప్పదని హుజూరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, అంబాల, ఉప్పరపల్లి, ఉప్పల్ గ్రామాలలో పర్యటించిన ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత చావు నోట్లో తలబెట్టారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజలు ఏ విధంగా బాధపడకూడని ఎన్నో రాత్రులు కష్టపడి పేదల సంక్షేమం కోసం ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో సుస్థిర స్థానం పొందరన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు మన పరిస్థితి ఎలా ఉండేదని, ఇప్పుడు అభివృద్ధి సంక్షేమంలో ఎలా ఉన్నాము మీరే ఆలోచన చేయాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ పాలన ఢిల్లీకి వెళ్తుందని, మరోసారి తెలంగాణ ప్రజలు ఢిల్లీ చేతుల్లో బానిసలు అవుతారని అన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని, నూతన మేనిఫెస్టో విడుదల చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన వస్తోందని అన్నారు. రైతుల కోసం ఎకరానికి రూ. 16వేల రైతుబంధు, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకంతో 3వేల రూపాయలను ఇవ్వనుందని, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కుటుంబ భీమా పథకాన్ని, వికలాంగులకు రూ. 4వేల నుండి 6వేల పింఛన్ పెంచడం జరిగిందన్నారు. రైతులకు 19వేల కోట్లు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని తెలిపారు. ఒకే ఒక్క అవకాశం కల్పిస్తే 1000 కోట్లతో హుజూరాబాద్ అభివృద్ధి చేస్తానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో నియోజకవర్గ ప్రజలతోనే ఉంటున్నామని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో తాను కూడా భాగస్వామిని అవుతూ అభివృద్ధిలో పాలుపంచుకుంటానని పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గత 20 సంవత్సరాల నుంచి ఇక్కడ ఒకే అభ్యర్థికి అవకాశం ఇచ్చారని అయినా ఇక్కడ అభివృద్ధి జరగలేదని అన్నారు. కౌశిక్ రెడ్డికి కుటుంబ విలువలు బాగా తెలుసునని అని, అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని తన కుటుంబం మాదిరిగా చూసుకుంటారని అన్నారు. మీ కుటుంబంలో ఒక ఆడబిడ్డగా నా కొంగు చాపి భిక్షం అడుగుతున్న ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. అనంతరం ఒక్కో మహిళకు బొట్టు పెడుతూ ఓటు వేయాలని కోరారు. దీంతో అక్కడున్న మహిళలంతా మద్దతు పలికి తప్పక ఓటేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మ గౌరవం పెంచింది సిఎం కేసీఆర్

### మాజీ ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** దళితుల ఆత్మ గౌరవం పెంచింది తెలంగాణ సిఎం కేసీఆర్ అని మాజీ ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.... దేశంలో పేదవారు దళిత జాతులు అని తెలుసుకుని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని సిఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఇచ్చారని అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కొనియాడారు. ఈ నెల 17న జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని, ఆ సభకు అన్ని దళిత కుటుంబాలు కుటుంబ సభ్యులం అందరం కలిసి వస్తాయని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పోడేటి రామస్వామి, టిజిపిఎ చైర్మన్ అంబాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్, బిఆర్ఎస్ నాయకులు మంద రాజేష్, అంబాల రాజు, వంశీ, రాంచంద్రమౌళి పాల్గొన్నారు.




# రేవంత్‌రెడ్డి వాహనం తనిఖీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వాహనాన్ని బుధవారం పోలీసులు తనిఖీ చేశారు. కామారెడ్డి నుండి సిరిసిల్ల వైపు వెళ్తున్న రేవంత్‌రెడ్డి వాహనాన్ని గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల తనిఖీలో భాగంగా రేవంత్‌రెడ్డి వాహనంతో పాటు వెంబడి వచ్చిన వాహనాలను సైతం తనిఖీ చేశారు. తనిఖీలలో చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.



## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు

- దళితులను అవమానిస్తే సహించం
- దళితులు ఆర్థికంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- దళితబంధు పథకం పొందిన ప్రతి లబ్దిదారుని కుటుంబం సంతోషంగా ఉంది

**చింతలపాలెం నవంబర్ 15 ప్రభాతవార్త:** కిష్టాపురం గ్రామంలో దళితులకు ఇచ్చిన దళితబంధు పథకంలో కమీషన్లు తీసుకున్నారని అవతవకలు జరిగాయని తప్పుడుప్రచారాలు చేస్తే సహించేదిలేదని కిష్టాపురం ఎస్సీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దేవపంగు ఆరోను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కిష్టాపురం గ్రామంలోని 67 ఎస్సీ కుటుంబాలకు దళితబంధు పథకం ఇప్పారన్నారు. జడ్పిటిసి చింతారెడ్డి చంద్రకళ సైదిరెడ్డి నిష్పక్షపాతంగా కమీషన్లకు కక్కుర్తి పడకుండా లబ్దిదారుడు ఎంపిక చేసుకున్న యూనిట్‌కు రూ.10లక్షలు అందేలా కృషి చేశారన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు ఒక్కొ లబ్దిదారుని వద్ద రూ.3లక్షలు కమీషన్ తీసుకున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేయవద్దని హెచ్చరించారు. కేవలం ఓటుకు మాత్రమే దళితులను ఉపయోగించుకున్నారని, ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలు, మోసపు మాటలు చెప్పడం సరికాదని హెచ్చరించారు. దళితులను కించ పరిచే విధంగా నీచపు రాజకీయాలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ నాయకులు, పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## హుజురాబాద్‌లో ముగ్గురు నామినేషన్ల ఉపసంహరణ..

### ఎన్నికల బరిలో 22మంది.. రెండు ఈవిఎంలు అవసరమంటున్న నిపుణులు..

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గంలో నామినేషన్లు, ఉపసంహరణ ఘట్టం బుధవారం ముగియడంతో చివరి రోజున ముగ్గురు అభ్యర్థులు వారి నామినేషన్లను స్వచ్ఛందంగా విరమించుకున్నారు. విరమించుకున్న వారిలో పైడపల్లి అంజయ్య (స్వతంత్ర అభ్యర్థి), కొత్తూరి రమేష్ (స్వతంత్ర అభ్యర్థి), బండి శ్రీనివాస్ (స్వతంత్ర అభ్యర్థి)లు ముగ్గురు ఉప సంహరించుకోవడంతో ఇక ఎన్నికల బరిలో 22మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు తెలిపారు. 22మంది అభ్యర్థులలో నాలుగు పార్టీల అభ్యర్థులు ప్రధానంగా పోటీ పడుతున్నప్పటికి నియోజకవర్గంలో మూడు పార్టీల మధ్యన పోటీ ఉంటుందని, రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూకుడుగా ఉన్నప్పటికి ప్రధానంగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల మధ్యనే త్రిముఖ పోటీ జరుగనుందని మేధావి వర్గాలు పేర్కొంటున్నాయి. పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య ఎక్కువ ఉండడంతో రెండు ఈవిఎంలు అవసరముంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## ఇంటింటికి ఆరు గ్యారంటీలను ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా జమ్మికుంట మండలంలోని నగురం గ్రామంలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబును గెలిపించాలని ప్రచారం చేశారు. తెలంగాణలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రణవ్ బాబు చేతి గుర్తుకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, నాయకులు ఏబూషి అజయ్, బిజిగిరి శ్రీకాంత్, ఇటుకాల గణేష్, పచ్చిమట్ల భాను, పొనగంటి కార్తీక్, ఆకుల సాయి, మోతె శంకర్, చెరుకు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరికలు....

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** మంగళవారం రాత్రి మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె ప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే జమ్మికుంట మండలంలోని వావిలాల, గోపాలపురం, నాగంపేట గ్రామాలకు చెందిన సుమారు వంద మంది యువకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర రావు, ఎర్రబెల్లి తిరుపతి రావు, దొండపల్లి గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు వీరేశలింగం, ఐలాపురం హరీష్, మామిడి రాజేష్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, సదానందం, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుల కేటాయింపులో నిబంధనలు పాటించాలి: కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15 - ప్రభాతవార్త:**



నామినేషన్ల ఉప సంహరణ తదుపరి పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించినందున అభ్యర్థులకు గుర్తులు కేటాయింపుల్లో ఎన్నికల సంఘం నియమావళిని తూచా తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఐడీవోసీ నుంచి బుధవారం నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో ఆమె టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అభ్యర్థులకు గుర్తులు కేటాయించాలని అన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది ఓటు హక్కు వినియోగానికి వచ్చిన ధరఖాస్తులు రిజిస్టర్‌లో నమోదులు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, కార్తీక్, శిరీష, మంగీలాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**జూలూరుపాడు, నవంబర్ 15 - ప్రభాతవార్త:**

ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటుహక్కును వినియోగించుకోవాలని సీఐ శ్రీనివాస్ అన్నారు. జూలూరుపాడు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బుధవారం జూలూరుపాడు సీఐ ఎనివాస్, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కులదీప్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లను ఎవరైనా ప్రలోభపెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన పోలీసే యాప్‌లను ఉపయోగిం చుకోవాలని అన్నారు. అదే విధంగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు వృద్దులు, వికలాంగులు ఎవరైనా పోలింగ్ బూత్‌లో వద్దకు రాలేని పరిస్థి తుల్లో ఉంటే రిటర్నింగ్ అధికారికి సమాచారం ఇవ్వాలని , అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూ రుపాడు, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండ లాలకు సంబంధించిన ఎస్సైలు పురుషోత్తం, రవి, షాహినలతో పాటు సీఆర్‌పీఎఫ్ సీఐలు, ఎస్సైలు, సేథ్థనిక ఏఎస్సై తిరుపతిరావు, హెచ్‌సీ శివాజీ, గణేష్ దయానంద్, సిబ్బంది సూర్యం, రవి రామకృష్ణ పాల్గొన్నారు.

## తుమ్మల జన్మదిన వేడుకలు జరిపిన వడ్డెబోయిన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం 25వ డివిజన్‌లో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు జన్మదినం సందర్భంగా ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకెన్నో జరుపుకోవాలని కోరుతూ బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. తుమ్మల గెలుపు కోసం కాంగ్రెస్ గడపగడప ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు పరిచే హామీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు, కొత్త సీతారాములు, శిరంశెట్టి వేను, గజ్జి సూర్యనారాయణ, అనంతుల నరసింహరావు, డివిజన్ ఇంచార్జ్ తుమ్మూరు రామిరెడ్డి, సినియర్ నాయకులు మదులాఫర్ ఈశ్వర్ లింగం, వెంకట నారాయణ, డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, ప్రచార కార్యదర్శి అనిశెట్టి గిరిబాబు, ఎస్‌కే.ఖాజా, కందికోండు శ్రీను, మహ్మద్ జానీ, బచ్చు మధు, మహిళ నాయకులు పంది బ్యూలా, పంది రయ్య, హేమలత, యశోద, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో 100శాతం వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, నవంబర్ 15, ప్రభాతవార్త :**

స్వేచ్ఛ, న్యాయబద్ధ, ప్రశాంత ఎన్నికలు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో నిఘా కళ్ళు, వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పారదర్శకంగా పోలింగ్ నిర్వహణకు సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 1456 పోలింగ్ కేంద్రాల్లో 100శాతం వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ ద్వారా పటిష్ట నిఘా పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఏలాంటి గొడవలు జరగకుండా ఉండేలా, ఎప్పటికప్పుడు పోలింగ్ సరళజతో పాటు, నిరంతర పర్యవేక్షణ చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. వెబ్ కాస్టింగ్‌తో తక్షణ స్పందన, చర్యలకు అవకాశం కలుగుతుందని, డబ్బు, మద్యం పంపిణీ చేసే వారిపై పోలీసులు నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో అక్రమాల అడ్డుకట్టకు వెబ్ కాస్టింగ్ దోహదపడుతుందన్నారు. వీడియో రికార్డింగ్ ద్వారా నింధితుల గుర్తింపు చర్యలకు చేపట్టవచ్చున్నారు. వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. జిల్లా స్దాయిలో కలెక్టరేట్‌లో అధికారులు నిరంతరం పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు

**చుంచుపల్లి, నవంబర్ 15 - ప్రభాతవార్త:**



ఈ నెల 30వ తేదీన జరగనున్న రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో కొత్తగూడెం నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ కమల్ కిషోర్ సోన్ చుంచుపల్లి మండలంలోని పెనగడపలో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలు, రుద్రంపూర్ లోని మూడు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ర్యాంపులు, విద్యుత్, ఫర్నీచర్, మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశీలించి పోలింగ్ బూత్‌ల వారీగా మొత్తం ఎన్ని ఓట్లు ఇందులో స్త్రీలు, పురుషులు, గత ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత అని అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఏవో రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

**కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:**

ఈ నెల 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఓటు హక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్ అన్నారు. బుధవారం కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలంలో ఉన్న వేపలగడనడ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, దివానయంగులు, వయోవృద్దుల కోసం ర్యాంపులు, దివ్యాంగుల సౌకర్యార్థం వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఓటుహక్కు వినియోగంపై ప్రచారం చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో లైజన్ అధికారి జినుగు మరియన్న పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలి

**- డీఎంహెచ్‌వో జేవీఎల్ శిరీష**

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15 - ప్రభాతవార్త:**



జిల్లాలో ఎక్కడైతే అబార్షన్ రేటు, ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉన్న ఏరియాల్లో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జేవీఎల్ శిరీష అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కొత్తగూడెం ఐడీవోసీ కార్యాలయంలో బుధశారం పీసీపీఎన్‌డీటీ జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా అడ్వైజరీ కమిటీలో ఆరు కొత్తగా నియమించిన స్కానింగ్ సెంటర్లు, నాలుగు రెనివల్స్‌కు అనుమతి ఇవ్వడంపై తీర్మానం చేయడం జరిగింది. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన స్కానింగ్ సెంటర్లుపై నిఘా ఉంచి వారికి చట్టపరమైన శిక్షలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ చైతన్య, డాక్టర్ కోరాశ్రీ, డాక్టర్ అనూష, డాక్టర్ నరేందర్, డీపీఆర్‌వో శ్రీనివాస్ రావు, డిప్యూటీ డెమో ఫయాజ్ మొయుద్దీన్,నాగలక్ష్మి, బేబీ పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బృందం

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 - ప్రభాతవార్త:**



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సభ్యులు బుధవారం సందర్శించారు. ఎఫ్‌ఎల్‌ఎన్ తొలిమెట్టు అమలు తీరు తెన్నులపై పర్యవేక్షణ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. వారికి పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన తీరుతెన్నులు గురించి హెచ్‌ఎం మేకల జోనయతిరాణి విశదీకరించారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి రాష్ట్ర మెంబర్ రవికుమార్, సెంటర్ ఫర్ స్క్వేర్ ఫౌండేషన్ మెంబర్ విశాల్ నాయుడు, కోఆర్డినేటర్లు మురళి, కార్తీక్, కొత్తగూడెం ఎంఈవో జుంకీలాల్, లక్ష్మీదేవిపల్లి మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, హైస్కూల్ హెచ్‌ఎం బాలాజీ, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్‌లు ఖాసీంపాషా,నాగేశ్వరరావులు,టీచర్లుఇన్నయ్య, తబుస్సుమ్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు ఇస్తారి, పల్లపు బజారు, చింతల సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 10వేల చొప్పున పంపించిన రూ. 30వేల నగదును బుధవారం ట్రస్ట్ సభ్యులు, నాయకులు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పొలగాని స్వామి, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, జన్నపాల శ్రీను, నడింపల్లి గోపాలు, ఉడుగు పాండు, రూపని ఎల్లయ్య, రాచమల్ల వెంకన్న, బోయస్వామి, చిన్న స్వామి, మాదగోని నరేష్, సోమన బోయిన మహేష్, దండంపల్లి శివ, మర్రి అశోక్, సుగూరి శ్రవణ్, ఈదుల



శివ, రూపని వెంకన్న, జన్నపాల స్వామి, సాగర్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## పిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాదం భిక్షపతి

**చిట్యాల,నవంబర్ 15, ప్రభాతవార్త:**



నల్లగొండ పట్టణంలోని ఎస్‌బిఆర్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన పిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశంలో చిట్యాల మండల గౌరవ అధ్యక్షులుగా పనిచేస్తున్న బాదం భిక్షపతిని సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి భిక్షం గౌడ్‌ల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భిక్షపతిని చిట్యాల మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేబల్లి శరత్, బండ విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, దంతూరి సైదులు గౌడ్, యాదయ్య, వనజ, అంజయ్య, లింగస్వామి, కరుణాకర్ గౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు.

## భగవాన్ బిర్సాముండా జయంతి



**దేవరకొండ,15నవంబర్,ప్రభాతవార్త:**

భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా పట్టణంలోని వివేకానంద ఒకేషనల్ కళాశాలలో ఎబివిపి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్ మాట్లాడుతూ ఆదివాసి ప్రజల హక్కులకోసం పోరాడిన యువకిశోరం బిర్సా ముండా అని అన్నారు. అణగారిన ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడిన నిజమైన మహానుభావుడుఅని, స్వతంత్ర ఉద్యమానికి సామాజిక సామరస్యంకోసం చేసిన కృషి దేశ ప్రజలకు ఎల్లవేళలా స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు అంకురి శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జ్ యలమల్ల హేమ సుందర్, అమితేష్, ఈశ్వర్, అంజలి, కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పైళ్ల వనితారెడ్డి

**బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని కేసిఆర్ బరోసా పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పైళ్ల నాయకత్వంలో కేసిఆర్ సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించడం జరిగిందని, మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, గాదె కవిత నరేందర్‌రెడ్డి, రాపర్తి రామకృష్ణ, జక్కి నగేష్, పిట్టల శ్యామల శ్రీనివాసులు, జాన మల్లేశం తదితరులున్నారు.

## ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన సీహెచ్ తేజు

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 15:**



ఈనెల 16, 17 తేదీలలో సూర్యాపేట జిల్లా నడిగూడెంలో జరగనున్న అండర్-14 ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ పోటీలకు హాలియాకు చెందిన చింతల చెర్వు తేజు ఎంపికయ్యాడు. తేజు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ చందూరు నందు 9వ తరగతి చదువుతున్నాడు. ఎంపికైన క్రీడాకారుడిని పాఠశాల ప్రిన్సిపాల్, కోచ్ లింగ్యా నాయక్, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాబందుల పార్టీ కాంగ్రెస్‌ను రాష్ట్రంలో రానివ్వం

**కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే గోసపడతారు**

**అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపుకు నాంది : బిఆర్ఎస్ నేత జిట్టా**



**బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త**

సిఎం కేసిఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపుకు నాంది పలుకుతాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పలువురు నాయకులు జిట్టా సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో సారి భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ రాబందుల పార్టీని ఆ పార్టీకి ఓట్లేస్తే అంతేనన్నారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఆకుల ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, చింతల లక్ష్మీనారాయణ, కడెం సాయిలు, సోమవారం శంకర్, ఇస్తారి, చంద్రశేఖర్, శ్రీకాంత్, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చెరుకు భాస్కర్, గాండ్ల రవి, కనకబోయిన నాగరాజు తదితరులున్నారు.

## కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం కొండమడుగు, మహాదేవపురం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు బుధవారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొండమడుగు గ్రామానికి చెందిన కొంగల నర్సింగరావు, బండారి శ్రీరాములు, మహాదేవపురంకు చెందిన ఎలిమినేటి స్వామిరెడ్డి, ఆకుల శివప్రసాద్, దేవరకొండ స్వామి, మునిగాల లక్ష్మయ్య, ఎండి.ఖలీల్‌పాషా, వెంగళ బాల్‌రెడ్డి, పచ్చిమట్ల రాము, మునిగాల లింగస్వామి, మునగాల సాయి, జంగయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కార్యక్రమంలో పంజాల ఆంజనేయులు గౌడ్, ఎండి.అష్రాఫ్ అలీ, తోట మహేష్, దేశం విజయ్, దండెం ప్రభాకర్, కావడపు శివారెడ్డి, కందాటి లక్ష్మారెడ్డి, దండె రవి, మునగాల జంగయ్య, గాండ్ల నాగేష్, పచ్చిమట్ల కృష్ణ, చెవుల కర్ణాకర్‌రెడ్డి, మునిగాల రామదుర్గయ్య, మధు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే తనయుని ఆర్థిక సహాయం



**చండూరు,15నవంబర్,ప్రభాతవార్త:**

చండూరుకు చెందిన నిరుపేద చేనేత కార్మికుడు తిరందాసు రామచంద్రం (70) మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయాన్ని బుధవారం చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిఎస్) సభ్యులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి 10వేల రూపాయలను పంపించారు. వాటిని చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్) అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ మృతుని భార్యకు అందజేశారు. సిపిఎస్ ఆధ్వర్యంలో తగినవిధంగా ఆదుకుంటామని తెలిపారు. అదేవిధంగా కౌన్సిలర్ కోడి వెంకన్న 5వేల రూపాయల ఆర్థిక సహాయం మృతుడి కుటుంబానికి అందజేశారు.మరో కౌన్సిలర్ 50కిలోల బియ్యం ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఎస్ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, ఏలె శ్రీను, చెరుపల్లి కృష్ణ, సంగేపు శ్రీను, వర్కాల విజయ్‌కుమార్, చెరుపల్లి నరేష్, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త**

భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల పోలీసు పరిశీలకుడు విపుల్ కుమార్ బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలోని 100,101 పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనతరం టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించారు. ఎన్నికల రోజున ఓటర్లకు కల్పించే సౌకార్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి వెంకటరెడ్డి, సిఐ సత్య నారాయణ, ఎస్ఐ యుగేందర్ తదితరులున్నారు.



## నామినేషన్ ఉపసంహరణ

**చండూరు,15నవంబర్,ప్రభాతవార్త:**



మునుగోడు బిఎస్పీ పార్టీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి తన నామినేషన్ బుధవారం ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు. తన నామినేషన్ దాఖలు దాఖలు చేసిన నాటినుండి బిఎస్పీ అభ్యర్థి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ దూసుకుపోతున్న సమయంలో ఒక్కసారిగా ఆయన నామినేషన్ ఉపసంహరణ విషయం తెలియడంతో నియోజకవర్గ బిఎస్పీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆలేరు అభివృద్ధి గొంగిడి సునీత మహేందర్ రెడ్డితోనే సాధ్యం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నివాసంలో ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు రాజీనామా చేసి భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ తొమ్మిదో వార్డు నుంచి దండబోయిన అనిల్ కుమార్, 9వ వార్డు కౌన్సిలర్ సిపిఐ ఆధ్వర్యంలో సుమారు 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. గుండాల మండలం మాసానిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేశారు. ఆత్మకూరు మండలం లింగరాజు పల్లి గ్రామం నుండి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే బొమ్మలరామారం మండల కేంద్రం



నుండి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

# మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మున్నూరు కాపు సంఘం మండల కమిటీని బుధవారం జిల్లా అధ్యక్షుడు సుంకరి సెట్టయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా ఆకుల బాలరాజ్, ఉపాధ్యక్షులుగా పలుగుల ప్రేమ్ కుమార్, మాడిశెట్టి సురేందర్, ప్రచార కార్యదర్శిగా కొన్ని దుర్వాసులు, కార్యదర్శులుగా పి.సతీష్ కుమార్, పలుగుల రజిని కుమార్, సహాయ కార్యదర్శిగా గడ్డి రవి, లక్కాకుల నరసింహులు, కోశాధికారిగా సింగం వెంకటేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి జిల్లా అధ్యక్షుడు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పలుగుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు గోనే ప్రకాష్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకై విస్తృతప్రచారం

మోత్కూరు ప్రభాతవార్త:



పాటిమట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో పూజ చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ రచ్చ కల్పన లక్ష్మి నరసింహ రెడ్డి, సర్పంచ్ దండేబోయిన మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు గణగాని రాజేష్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గనగాని యాదగిరి, బండ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

అడ్డగూడూరు ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటుటు చౌళ్ళరామారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎన్నికల అబ్జర్వర్ ఐఏఎస్ అధికారి బాలకిషన్ ముండా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ నాగరాజు, ఎంపిఓ ప్రేమ, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో మండలంలోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అవ్వ కారుకే వేయాలే ఓటు

రాజాపేట ప్రభాతవార్త:



ఆలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగంగా బుధవారం రాజాపేట మండల కేంద్రంలో అవ్వ పింఛన్ వస్తుందా అని రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష అడగగా ప్రతినెల నెల పింఛన్ వస్తుంది బిడ్డ అంటూ ఎంతో మురిసిపోతూ సమాధానం చెప్పింది. మరి ఓటు ఎవరికి వేస్తావు అనగా ఇంకెవరికి వేస్తాను బిడ్డా నా పెద్దకొడుకు కేసీఆర్ కారు గుర్తుపై వేస్తానని చెప్పింది. మరోసారి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి 50వేల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇలా సట్టు తిరుమలేశ తనదైనప శైలిలో ప్రతి ఓటరును కలుస్తూ ప్రేమతో పలకరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని వివరిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ విషయంపై నియోజకవర్గంలో సట్టు తిరుమలేశకు ప్రత్యేక గుర్తింపు, అభినందనలు వస్తున్నాయి.

# బీఆర్ఎస్ ప్రచారంలో గొంగిడి సునీత కూతుళ్ళు

మోటకొండూర్ ప్రభాతవార్త:



మండలంలోని చాడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతుళ్ళు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి శ్రీధర్ రెడ్డి, ఆత్మకూర్ పిఎసిఎస్ డైరెక్టర్ మహమ్మద్, బిఆర్ఎస్ నాయకులు మల్ల సిద్దులు, ముస్త్యాల సుదర్శన్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

అడ్డగూడూరు ప్రభాతవార్త: మండల కేంద్రం నుండి గట్టు సింగారంకు వెళ్లే రహదారిలో పోలీసులు బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ద్విచక్ర



వాహనంపై ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 8.26 లీటర్ల అక్రమ మద్యాన్ని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని మోత్కూర్ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో గోవర్ధన పూజ

భువనగిరి ప్రభాతవార్త:



పట్టణంలో గోవర్ధన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పసుపునూరి నాగభూషణం స్వగృహంలో ప్రత్యేకంగా శోభాయ మానంగా ఏర్పాటు చేసిన గోవర్ధన పూజ కార్యక్రమం అనేక మంది భక్తుల మధ్య అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. హరే రామ హరే కృష్ణ ధర్మ ప్రచారక్ భక్తులు ఈ కార్యక్రమానికి విచ్చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# కోర్టుకు హాజరైన రఘునాధపురం జేఏసీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో భాగంగా 100వ రోజు లక్ష్మి నరసింహ స్వామి పాదల నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేపట్టినందుకు రాజాపేట పోలీసులు నమోదు చేసిన కేసులో భాగంగా బుధవారం కోర్టుకు మండల సాధన కమిటీ సభ్యులు 16 మంది ఆలేరు కోర్టు మేజిస్ట్రేట్స్ ముందు హాజరయ్యారు. తిరిగి జనవరి 24వ తేదిన వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో గాడిపల్లి శ్రవణ్, పల్లె ప్రవీణ్, బుడిగే పెంటయ్య, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, కటకం వెంకటేష్, గంజి పాండు, నల్ల అశోక్, బింగి పాండు, కటకం నగేష్, దొంకేనా మహేందర్, చల్లూరి చిన్న పోచయ్య, కలకుంట్ల కొమురయ్య, బత్తాం భలరాజు, బల్ల మురళి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

మాడ్గులపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):

మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో గత పది ఏళ్లుగా చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి అవినీతి ఆరోపణలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఓటమి భయంతో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎల్ఆర్ చేస్తున్న అసత్య అవినీతి ఆరోపణలను మానుకోవాలని ధ్వజమెత్తారు. దాచేపల్లి మండలం మాదినపాడు గ్రామానికి చెందిన బిఎల్ఆర్ పదవికాంక్షతో సేవ ముసుగులో మిర్యాలగూడ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి రథసారథి ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం జీర్ణించుకోలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులలో రైతు భరోసాపై స్పష్టత లేదని రైతులను మోసం చేసి మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు మాత్రమే అమలుకు సాధ్యం కాని వాగ్దానాలను చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ జావెద్, వల్లపుదాసు శేఖర్‌లు పాల్గొన్నారు.



# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 15 (ప్రభాతవార్త)



న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారంస్థానిక కోర్టు నందు బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయస్థాన భవన సముదాయాల నిర్మాణానికి, న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం న్యాయవాదులు ఎంపి ఉత్తమ్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, నట్టె సత్యనారాయణ,అంబటి శ్రీనివాస్, చల్లా కృష్ణయ్య, కుక్కడపు బాలకృష్ణ, చనగాని యాదగిరి, నవీన్‌కుమార్, నగేష్ రాథోడ్, క్రాంతికుమార్, రేణుకాదేవి, రమాదేవి, ప్రదీప్తి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వృద్ధుడు మృతి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 15 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలోని 70 సంవత్సరాల వృద్ధుడు గత రాత్రి మరణించినట్లు ఎస్ఐ హరికృష్ణ తెలిపారు. పట్టణంలో గత కొంతకాలంగా భిక్షాటన చేసే వృద్ధుడు మంగళవారం రాత్రి ప్రభుత్వ ఆస్పత్రికి సమీపంలో రేకుల షెడ్ వద్ద అపస్మారక స్థితి లో ఉండగా మున్సిపాలిటీకి చెందిన కార్మికులు, శానిటరీ మేస్త్రి ఉడుగు నర్సింహారావు గమనించి పక్కనే ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే వృద్ధుడు చనిపోయినట్లు వైద్యులు తెలియజేశారు. ఈ కేసులో విచారణ చేయగా మృతుడు ప్రతిరోజు రాత్రి రేకుల షెడ్ వద్ద నిద్రిస్తాడని సమీపంలోని షాపుల వారు తెలియజేశారని ఎస్ఐ తెలిపారు. మృతుడు తెల్లని గడ్డం కలిగి బక్కపలచగా ఉండి గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని మృతుడి ఆచూకీ తెలిసిన వారు హుజూర్‌నగర్ ఎస్ఐ సెల్ నెం.8712586051కు కాల్ చేసి తెలపాలన్నారు.



# ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

మేళ్ళచెరువు నవంబర్ 15 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా గణపతి సహస్ర నామార్చనలు,ఆకాశదీపోత్సవములు, దీపప్రార్థనలు, అభిషేకములు, సహస్రనామ పారాయణములు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. మేళ్ళచెరువులో గల అన్ని దేవాలయాలలో ఆకాశ దీపోత్సవములు, దీపప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహన నక్షత్రమాచార్యులువెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి సతీమణి ప్రచారం

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ సతీమణి కమల, జెడ్పీటీసీ జ్యోతితో కలిసి బుధవారం మండల కేంద్రంలోని ఇంటింటికి తిరిగి ఎన్నికల మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ సాంప్రదాయ బద్ధంగా కుంకుమ బొట్టు పెట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి తన భర్త కిషోర్‌కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ త్రివేణి, మాజీ ఎంపీపీ ఒర్సు లక్ష్మి, బొడ్డుగూడెం సర్పంచ్ రజిత, ఎంపీటీసీ చిగుళ్ళ ఉపేంద్ర, చేగోని మంజుల, చిప్పలపల్లి అరుణ, దాసరి వీరలక్ష్మి, మహిళా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమం

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లిమండలం జెతి రామ్ తండాలో బుధవారం జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ సేవాలాల్ సంఘం అధ్యక్షుడు భూక్య రవీందర్ నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌నే గెలిపించండి

మిర్యాలగూడ, నవంబర్ 15 (ప్రభాతవార్త



రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న తనను ఆదరించి, ఆశీర్వాదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధిని కొనసాగిస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం ఎన్నికల్లో భాగంగా ప్రగతియాత్ర కార్యక్రమంలో చేపట్టిన ప్రచారం బుధవారం దామరచర్ల మండలంలోని కొత్తపేటతండా, దూద్యాతండా, కేతావత్‌తండా, గొన్యాతండా, బాలాజీనగర్, గణేష్‌పాడ్, తాళ్లవీరప్పగూడెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నాలుగు దశాబ్దాల ప్రజాజీవితంలో గిరిజనులతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు పథకాలు చేపట్టామని, అభివృద్ధిని కూడా అదే స్థాయిలో కొనసాగిస్తూ మారుమూల గ్రామాలకు సిసి, బిటి రహదారులతో పాటు డ్రైనేజీలు, విద్యుత్‌సరఫరా, చిన్ననీటి వనరుల ఏర్పాటు తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కోట్లాది రూపాయలతో నూతనంగా ఏర్పడిన తండాలను అభివృద్ధి చేసినట్లు గణాంకాలతో వివరించారు. గిరిజనులకు పోడుభూముల పట్టాలందించిన కెసిఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.అభివృద్ధిని కాంక్షించే వారందరు కారుగుర్తుకు ఓటేసి బిఆర్ఎస్‌కు అండగా ఉండాలన్నారు. ఈ క్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, జడ్‌పిటిసి అంగోతు లలితాహాతీరాం, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, వైస్ఎంపిపి కటికం సైదులురెడ్డి, బిఆర్ఎస్ మండలప్రధానకార్యదర్శి దారాగాని వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా మాలధారణలు

నార్కట్‌పల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త



హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాసంలో కఠినమైన నియమాలతో భగవంతుడిని ఆరాధించే భక్తులు దీక్షా మాలలు ధరించడం ఎప్పటినుండో కొనసాగుతున్నది.కార్తీకమాసం సందర్భంగా బుధవారం మండలంలోని మాండ్ర గ్రామంలో అర్చకులు ఉత్తరపల్లి నర్సింహాచార్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వాములవారికి పంచామృతాభిషేకములు, సింధూర అభిషేకములు నిర్వహించిన అనంతరం భక్తులు అయ్యప్ప, ఆంజనేయ మాలలను ధరించారు.అయ్యప్ప ఆంజనేయస్వాముల విగ్రహాలకు పంచామృతాభిషేకములు, సింధూరాభిషేకములు, అష్టోత్తర శతనామ పూజలను అర్చనలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు మాలలు ధరించిన స్వాములు గురుజ రాములు, గురుజ వీరయ్య, జెనిగె శివ, మల్లెబోయిన నర్సింహ్మ, యాదయ్య, మేడి శంకరయ్య, పెరిక నాగేశ్, సత్తయ్య, రామలింగయ్య, శేఖర్ తదితర భక్తులు స్వాములు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని అక్రమ వాహనాలను అదుపు చేయండి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇనుముల ఫిర్యాదు

*మంథని - ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో ఇతర రాష్ట్రాలకు చెందిన గుర్తుతెలియని వాహనాలు నంబర్‌ప్లేట్ లేకుండా తిరుగుతున్నాయని వీటిలో తిరుగుతూ ఓటర్లను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఇలాంటి వాహనాలపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంఛార్జీ ఇనుముల సతీష్ బుధవారం ఎన్నికల రిటరి ్నంగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయటానికి మహారా ష్ట్ర, కర్నాటక, చత్తీస్‌ఘడ్‌రాష్ట్రాల చెందిన వాహనాల్లో నంబర్‌ప్లేట్ లేకుండా బ్లాక్ అద్దాలతో ఉన్న వాటిలో గుర్తుతెలియని వ్యక్తలు తిరుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వాహనాల్లో ఎవరు తిరుగుతున్నారో పోలీసులు తేల్చాలన్నారు. గతంలో ఎన్నికల సమయంలో నంబర్‌ప్లేట్ లేని వాహనాల్లో పలు నేరాలకు పాల ్పడిన సంఘటనలు ఉన్నాయని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో




గతంలో జరిగిన సంఘటనలు జరుగకుండా అధికారులు పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సుప్రీంకోర్టు నిబందనలకు విరుద్దంగా నంబర్‌ప్లేట్ లేకుండా నల్ల అద్దాలతో ఉన్న వాహనాల్లో తిరుగుతున్న వారిపైన అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర డిజిపి, జిల్లా కలెక్టర్, రామగుండం సీపీ, మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు సతీష్ తెలిపారు

## మంథని వార్త

## మంథని అసెంబ్లీ ఎన్నికల బరిలో 21 మంది

*మంథని - ప్రభాతవార్త*

మంథని అసెంబ్లీ ఎన్నికల బరిలో 21మంది ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహారణ అనంతరం 21 మంది పోటీలో ఉన్నారని 24మంది నామినేషన్లు వేయగా ముగ్గురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నారని ఆయన తెలిపారు. కాగా ఎన్నికల బరిలో ఉన్న వారిలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చందుపట్ల సునీల్‌రెడ్డి, పుట్ట మదూకర్, అరికిల్ల రామకృష్ణ, చల్లా నారాయణరెడ్డి, చిట్యాల శ్రీనివాస్, అజిత్‌కుమార్ సాగి, పోతుల అన్వేష్, ఆర్ల నాగరాజు, చల్లా లక్ష్మణ్, నూనే రాజేశం, కొండ మహేందర్, పోతుల రాజేష్‌కన్నా, గట్టు కిషన్‌రావు, దుర్గం నాగేశ్వర్‌రావు, మాడం వెంకటేశ్, గొరిగే కిరణ్‌కుమార్, ఇరుగురాళ్ల సంతోష్,రణవేణ లక్ష్మణ్, నూనె సంజీవ్, బుటి ్ట దామోదర్ ఎన్నికల బరిలో వారి భవితవ్యం తేల్చుకోనున్నారు.

## ఆపదలో ఉన్న వ్యక్తికి చేయూత నందించండి

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*

కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఎండి గౌస్ తనకు వచ్చిన వ్యాధికి చికిత్స చేయించుకోవటానికి ఆర్థిక స్థోమత లేకపోవటంతో ఆపన్న హస్తంకోసం ఎదురుచూస్తున్నారు. ఎండి గౌస్ గత కొంత కాలంగా బ్రేయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడు. వైద్యకోసం ఇప్పటివరకు రూ.15లక్షల వరకు కుటుంబ సభ్యులు ఖర్చుచేశారు. అయినను జబు ్బ నయం కావాలంటే మరో రూ.10లక్షలు ఆసుపత్రిలోచికితస కోసం అవసరం కావటంతో ఏం చేయాలో తెలియని స్థితిలో గౌస్ కుటుంబం ఉంది. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని గౌస్ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. గౌస్‌కుటుబాన్ని ఆదుకోవటానికి కమాన్‌పూర్‌లో ని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తమవంతుగా ప్రయత్నం చేస ు న్నారు. గతంలో ఎం తోవ ుందిని ఆదుకున్న హెలి ్పంగ్ హ్యాండ్స్ సభ్యులు గౌస్‌ను అదుకోవటానికి ముందుకు వచ్చారు. గౌస్‌ను ఆదుక ోవాల నుకునే వారు దాతలు 98 66 394575కు ఫోన్‌పే గూ గుల్‌పే చేయాలని హెల్పింగ్ హ ్యండ్ ్స సభ్యులు కోరారు.



## గ్రామపంచాయితీ రికార్డులను పరిశీలించిన ఎంపిడివో

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*



కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామపంచాయతీ రికార్డులను బుధవారం కమాన్‌పూర్ ఎంపిడివో శేషయ్యసూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులకు లోబడి పనులు చేపట్టాలని రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజ్యలక్ష్మి ఉన్నారు

## ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*

ప్రస్తుత సాధారణ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఓటుహక్కు వినియోగంపై ఓటర్లను చైతన్యపర్చేందుకు గాను ఈనెల 16న కేంద్ర ప్రభుత్వ ప్రసార సమాచార మంత్రితత్వశాఖ అధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్రప్రచార అధికారి జి.కోటేశ్వర్‌రావు తెలిపారు. పట్టణంలోని స్థానిక మీనా ఇంజనీరింగ్‌కళాశాల ప్రాంగంలో ఈనెల 16న ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిం ్వాహణాధికారి,ఎస్‌బిఇఇపి నోడల్‌అధికారి ప్రేమ్:కరణ్‌రెడ్డితో పాటు ఇతర జిల్లా నోడల్ అధికారులు పాల్గొని మొదటిసారి ఓటు వేస్తున్న యువతకు ఎన్నికల మొబైల్‌యాఫ్ వినియోగం, అవినీతికి తావులేని ఓటుహక్కు వినియోగంపై వారిని చైతన్యపర్చనున్నట్లు తెలిపారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ సమక్షంలో పలువురు చేరిక

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని చర్చిబజార్‌కు చెందిన న్యాయవాది కాశిమళ్ల సుధీర్‌కుమార్ అధ్వ ర్యం లో సుమారు 100మంది యు వకులు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమ క్షంలో పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా వారికి సిద్ధార్థ గులాభి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. బిఆర్‌ఎస్‌లో చేరిన వారిలో జి.అరుణ్‌కుమార్, డి.చరణ్, టి.వినోద్, రమేష్, ప్రశాంత్, ప్రవీణ్, రాము, విజయ్, నాగరాజు, దాసు, వినోద్, నవీన్, రాము, ఫణీలున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, సంపత్,గోపి, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.ఈదులగూడెంకు చెందిన బుడికెజంగాల కులస్తుల 20 కుటుంబాలు బిఆర్‌ఎస్ 4వ వార్డు ఇంచార్జి బొడ్డు నందకిశోర్‌యాదవ్ అధ్వర్యంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. సంక్షేమ పథకాలకు అకర్షితులై బిఆర్‌ఎస్‌లో చేరుతున్నాన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు అలుగుబెల్లి నాగరాజు, చల్లా వెంకన్న, బంటు శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

## ఎలిగేడు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపన్యాస పోటీలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం మానవ జీవనములో ప్రకృతి పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎలిగేడు,ధూళికట్ట జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలల నుండి 8 మంది విద్యార్థులు పాల్గొని ఉపన్యాసించారు. మానవ జీవనంలో పకృతి పాత్ర పై ప్రసంగించిన సాహిత్య 9వ తరగతి విద్యార్థి మొదటి స్థానంలో నిలిచారు. ఈ నెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉపన్యాస పోటీల్లో పాల్గొననున్నారు. న్యాయ నిర్ణేతలుగా జి.నవీన్‌కుమార్ బి.లావణ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రావు,ఉపాధ్యాయులు సిఆర్పి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన అభిజ్ఞ

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల సాంఘిక శాస్త్ర టీచర్స్ ఫోరం నిర్వహించిన గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ లో భాగంగా 6 నుండి 9 వ తరగతి విద్యార్థులకు ఉపన్యాస పోటీలను ఓదెల పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పి. అభిజ్ఞ 9 తరగతి తన ప్రతిభను కనబరిచి మొదటి బహుమతి సాధించిన అభిజ్ఞ కు జడ్‌పి హెచ్‌ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ బహుమతి అందజేశారు. మండల స్థాయి పోటీలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థినికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి. జావేద్ అభినందనలు తెలిపారు.

## తండ్రి ఆస్తిలో వాటా ఇప్పించుట గురించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

*జూలపల్లి,ప్రభాతవార్త :*

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గిరిమల్ల లక్ష్మీ తన స్వస్థలం పెద్దపల్లి రాజీవ్‌నగర్‌లో నివసిస్తున్నారు. తన పుట్టినిల్లు పెద్దాపూర్ గ్రామం తండ్రి ఇద్దరు ఆడపిల్లలు ఉండగా తీది 17/05/2021 రోజు తన తండ్రి మరణించగా,తన తండ్రి మరణించా,తన తండ్రి పేరున ఉన్న పెద్దాపూర్ గ్రామంలోని ఇంటి నెంబర్ 8-58 అట్టి ఇంటిని తన చెల్లెలు అగు గిరిమల లతపై గ్రామపంచాయతీ కార్యదర్శి,సర్పంచి భర్త కలసి అక్రమంగా నాకు సమాచారం అందించకుండా మా తల్లి అయిన నరసమ్మ 83 సంవత్సరాలు మతిస్థిమితం సరిగా లేని పరిస్థితిని చూసి చేత దాన పట్టా చేయించుకున్నారు. దీనికి పంచాయతీ కార్యదర్శి నాన్న పేరు మీద ఉన్న ఇల్లును అమ్మ పేరుకు లంచం పొంది తప్పుడు ధ్రువీకరణ పత్రం రాసి ఇచ్చి పట్టా అయ్యే విధంగా చేశారు. దొంగ పట్టా చెసుకున్న మా చెల్లెలిపై సహకరించిన కార్యదర్శి,సర్పంచి భర్తపై తగు చర్యలు తీసుకోవాలని నా ఆస్తిలో నా వాట నాకు విధంగా చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు అందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

*పెద్దవూర, నవంబర్ 15 ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన కీర్తిశేషులు పాతనబోయిన చంటి ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మదు, గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈటల 20ఏళ్లలో హుజురాబాద్‌కు చేసిందేమి లేదు





**మొదటి పేజి తరువాయి...**

బుధవారం జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి, నాగంపేట, రాచపల్లి, మల్లన్నపల్లి, శాయంపేట, బిజిగిరిషరీఫ్, ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి, సిరిసేడు, మర్రివానిపల్లి, చిన్నకొమిటిపల్లి, ఇల్లందకుంట, శ్రీరాములపల్లి గ్రామాలలో సుడిగాలిలా పర్యటించారు. బిజిగిరషరీఫ్‌లోని పవిత్ర ఇంకూషావళి దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, చాదర్‌ను సమర్పించారు. దర్గా మతపెద్దలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్‌కు శాలువాలతో సత్కరించి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిజిగిరిషరీఫ్ గ్రామంలో ఆశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రణవ్ మాట్లాడుతూ గడిచిన 10సంవత ్సరాల కాలంలో ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను పూర్తిగా విఫలమైయ్యారని తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో రైతులను, నిరుద్యోగులను, ఉద్యోగులను, అన్ని వర్గాల ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతూ కాలం వెల్లబుచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతినెల సరైన సమాయానికి జీతాలు ఇస్తున్నారా..? ఎప్పుడు ఇస్తున్నారు..? ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు ఎప్పుడు వస్తున్నాయి.. గాడితప్పిన ప్రభుత్వాన్ని ఇక ప్రజలు గాలిలో కలిపే రోజులు దగ్గర పడ్డాయని ప్రణవ్ జోస్యం చెప్పారు. ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమం పేరుతో హుజురాబాద్‌లో శాసనసభ్యునిగా గెలుపొంది, రెండు పర్యాయాలు మంత్రిగా బాధ్యతలు చేపట్టి హుజురాబాద్‌కు ఏం ఒరిగపెట్టవో.. తేటతెల్లం చేయాలని ప్రణవ్‌బాబు డిమాండ్ చేసారు. హుజురాబాద్‌లో ఈటల అభివృద్ధి చేస్తే.. ఎందుకు గజ్వేల్‌కు పారిపోయావో.. నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. డిసెంబర్ 3తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఆ వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు ప్రణవ్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుక్షణమే.. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మహిళల సంక్షేమం కోసం ప్రతి మహిళకు నెలకు 2500రూపాయలు, ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలండర్ అందిస్తామన్నారు. నియోజకవర్గంలో డిజిటల్ లైబ్రరీలు, ప్రత్యేక స్టడి సెంటర్లు ఏర్పాటు చేసి, పోటీ పరీక్షలకు నిరుద్యోగులు సమాయత్తం అయ్యేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం మధ్యం దుకాణాలు పెంచి యువతను మత్తుకు బానిసలు చేస్తున్నదని ప్రణవ్ ఆవేదన వ్యక్తం చేసారు. నిరుద్యోగులను మభ్యపెట్టేందుకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడం, మళ్లి వాటిని రద్దు చేయడం, దొడ్డిదారిని కేసులు వేయించడం తప్ప ప్రభుత్వం చేసేందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు కార్యచరణ రూపొందించినట్లు ప్రణవ్‌బాబు పేర్కొన్నారు. యువకులు, ఉన్నత విద్యకోసం యువ వికాస పథకం కింద 5లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయన్నుట్లు ఆయన తెలిపారు. ఈ పనులన్ని చేయడానికి మీ బిడ్డగా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి ఓటు వేయాలని ప్రణవ్‌బాబు చేతులెత్తి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, అరుకాల వీరేశలింగం, మాధవరావు, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, గూడెపు సారంగపాణి, సాయినిరవి, ఇమ్రాన్, ఇక్బాల్, దొమ్మటి వెంకన్నలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## దండం పెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి

### - మడిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటా.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** అక్కా, చెల్లెల్లారా.. అన్నదమ్ముల్లారా, అవ్వ, తాత మీకు దండం పెట్టి కడుపులో తలపెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి.. ఇరవై ఏళ్ళుగా చేయని అభివృద్ధి 5 సంవత్సరాలలో చేసి చూపిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్, మడిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సిఎం కేసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు మన పరిస్థితి ఎలా ఉండేదని, ఇప్పుడు అభివృద్ధి సంక్షేమంలో ఎలా ఉన్నాము మీరే ఆలోచన చేయాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ పాలన ఢిల్లీకి వెళ్తుతుందని, మరోసారి తెలంగాణ ప్రజలు ఢిల్లీ చేతుల్లో బానిసలు అవుతారని అన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసిఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని, నూతన మేనిఫెస్టో విడుదల చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన వస్తోందని అన్నారు. రైతుల కోసం ఎకరానికి రూ. 16వేల రైతుబంధు, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకంతో 3వేల రూపాయలను ఇవ్వనుందని, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కుటుంబ భీమా పథకాన్ని, వికలాంగులకు రూ. 4వేల నుండి 6వేల పింఛన్ పెంచడం జరిగిందన్నారు. రైతులకు 19వేల కోట్లు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు సిఎం కేసిఆర్ అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నా కష్టాన్ని గుర్తుంచుకోవాలని, అసలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదన్నారు. మొండికుంటను రెండు కోట్లతో అభివృద్ధి చేస్తానని, తాళ్ళల్ల వారిపై బ్రిడ్జి కట్టిస్తానని గ్రామంలో బొడ్రాయి, శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయం పున: నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. మడిపల్లి గ్రామంలో నాకు మెజార్టీ ఓట్లు వేసి గెలిపిస్తే మడిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా మేము ప్రజా సేవ కోసమే మీ మధ్యలోనే తిరుగుతున్నామని ఒక్క అవకాశం ఇచ్చి మీకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలంటూ హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని కోరారు. మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న అవకాశం ఇవ్వమని ప్రాధేయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే రానున్న రోజుల్లో మరింత ఉత్సహంతో మీకు సేవ చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తాడని అన్నారు. అనంతరం 30 మంది బిజెపి పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి కౌశిక్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం బిఆర్ఎస్‌లో 'భీ' టీం రెడీ ?

### - దిక్కులు చూస్తున్న సీనియర్ నాయకత్వం - అపర చాణక్యుడి ఆట మొదలెట్టిన టీం లీడర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీలో 'భీ'టీం సిద్ధమైనట్లు విశ్వసనీయమైన సమాచారం. గత కొంత కాలంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పొడి పొడిగా రాజకీయాలు నడుస్తున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ఈ నెల 30వ తేదీన జరిగే రాష్ట్ర శాసన సభ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసి ఉపసంహరణ గడువు బుధవారంతో ముగియడంతో ఇక ఎన్నికల ప్రచారంపైనే ప్రధాన పార్టీ అబ్యర్థులు దృష్టి కేంద్రీకరించారు. దరిమిలా రామగుండం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ సారి తన ప్రచార పంథా ఎవ్వరికీ ఊహకందని విధంగా తన ప్రచార శైలిని మార్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రామగుండం నియోజక వర్గంలో అర్బన్, రూరల్ రెండు ఉన్నాయి. ఇందులో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లు అర్బన్ ఏరియా పరిధిలోకి వస్తాయి. అంతర్గాం, పాలకుర్తి రెండు మండలాలు గ్రామీణ ప్రాంతంలోకి వస్తాయి. అయితే రెండు డివిజన్లలో కార్పొరేషన్ ప్రధానంగా ఉంటుంది. మొత్తం రామగుండం నియోజక వర్గంలో 2లక్షల 19వేల 882 ఓట్ల సంఖ్య ఉంది. ఇందులో కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో దాదాపు ఒక లక్ష డెబ్బై వేల ఓట్ల సంఖ్య ఉంటుంది. అందుకే కార్పొరేషన్ పరిధిలోని ఓట్లు అత్యంత కీలకంగా పరిగణిస్తారు. ఈ విషయాన్ని రామగుండంలో అనుభవం కలిగిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పార్టీలో ఏర్పడిన పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 34 మంది కార్పొరేటర్లలో కొంత మందితో కొన్ని సందర్భాలలో తలెత్తిన చోటా మోటా విషయాలను దృష్టిలో ఉంచుకొని, 50 డివిజన్లలో ఒక్కొక్క డివిజన్లలో 5 గురు చొప్పన మొత్తం 250 మంది యువకులను ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ విషయం కార్యకర్తలలో ఇప్పటికే హాట్ హాట్‌గా చర్చనీయాంశంగా ఉంది. కోరుకంటి చందర్ నూతనంగా అమలులోకి వచ్చే అంశం ఏమిటంటే కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలో ఒక్కొక్క డివిజన్‌లో ఐదుగురు చొప్పన నూతన క్యాడర్ రంగంలోకి దిగుతుంది.



వీరు అయిదుగురు సమన్వయంతో సంబంధిత డివిజన్లలోని ఓటర్లందరినీ ప్రత్యేక్షంగా ముఖా ముఖిగా కలుసుకొని మాట్లాడారు. రానున్న పది నుంచి పదిహేను రోజుల పాటు దినం తప్పకుండా ప్రతీ ఒక్క ఓటర్‌ను కలిసి ఓట్లు వేయాలని చెప్పడమే వారి ఏకైక పనిగా నిర్ణయించారు. కోరుకంటి చందర్ ఇప్పటికీ స్వతహాగా ఇది నాల్గవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేయడం. అంతకు ముందు కూడా కొప్పుల ఈశ్వర్ ఎన్నికలలో ప్రధాన బాధ్యతలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత కూడా రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో కూడా ఆయన బాధ్యతలు స్వీకరించారు. రామగుండంలో ఈ సారి నూతనంగా నిర్మించి బీ టీంతో విజయం కావాలన్న ఎత్తుగడ ఏ మేరకు సక్సెస్ అవుతారని అందరూ ఆసక్తిగానే చూస్తున్నారు.

## నల్ల బంగారు గనులకు కాంగ్రెస్ పార్టీ జీవం పోసింది

### - నష్టాల ఊబిలో కూరుకుపోతే ఈక్విటీ పెంచి దారిన పెట్టింది
### - బొగ్గు గనులను జాతీయం చేసిన ఘనత ఇందిరమ్మది
### - కాంగ్రెస్ పార్టీతోనే సింగరేణికి భవిష్యత్
### - ఓసిపి 5 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ నష్టాల ఊబిలో కూరుకుపోయి ఖాయిలా పరిశ్రమల జాబితాలో పడిపోయే క్లిష్టమైన



సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆనుకుని సంస్థను లాభాల బాటలోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని మక్కాన్‌సింగ్ అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల సందర్భంగా గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి సంస్థకు చెందిన ఓపెన్‌కాస్ట్ 5వ గనిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రచార సభలో పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి సంస్థను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని చెప్పారు. 1992 ప్రాంతంలో సింగరేణి సంస్థ దాదాపుగా 400 కోట్ల రూపాయల నష్టాలలో కూరుకుపోయిన సందర్భంలో అప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా ఉన్న మన నాయకులు స్వర్గీయ జి.వెంకటస్వామి అప్పటి భారత ప్రధాని పివి నర్సింహ రావుతో మాట్లాడుతూ సింగరేణి ఈక్విటీ పెంచి 400 కోట్ల రూపాయలు కేటాయించి, సింగరేణి సంస్థకు పునర్నిర్మాణం చేసి, కార్మికులు లక్షల రూపాయలు లాభాల వాటా తీసుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. ముందుగా ప్రాజెక్ట్ ఆవరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అనంతరం ప్రాజెక్ట్‌లో ఉన్న కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ఇన్‌కంట్యాక్స్ రద్దు చేస్తామని, సింగరేణి పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా సురక్షిత పరిపాలన చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. సింగరేణిలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి మీద దృష్టి పెట్టరు కానీ, వాటిపై ప్రశ్నిస్తారనే భయంతో యాజమాన్యం కావాలని చేస్తున్నారని అన్నారు. కార్మికులను కలిసే స్వేచ్ఛ కూడా యాజమాన్యంఇవ్వడం లేదని



ఆరోపించారు. ఎన్నికల కమీషన్ ఆలోచించి కార్మికులను కలిసి ఓట్లు అడిగే హక్కు కల్పించాలని కోరారు. సింగరేణి నిధులను దుర్వినియోగం పరిచిన కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల కష్టాలు తీరుస్తామని, అండగా ఉంటామని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. అంతకు ముందు ఫైవింక్లయిన్ ఏరియా చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. ఒగ్గు, డోలు కళాకారుల ఆట పాటలతో, టపాసుల మోతలతో ప్రాజెక్ట్ వరకు చేరుకున్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.